
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States



విలేకరులుకావలెను
ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో విస్తరించి ఉన్న "వార్తా ప్రభ" తెలుగు దిన పత్రిక కు జర్నలిజంపై ఆసక్తి, ప్రజా సమస్యలు మరియు వాటి పరిష్కార మార్గాలపై అవగాహన ఉన్న వారు అసెంబ్లీ వారీగా విలేకరులుగా పని చేయుటకు కావలెను. జర్నలిజం లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. ఆసక్తిగలవారు బయోడేటా తో ఈ కింది నెంబర్ లో సంప్రదించగలరు.
సెల్ : 9347993188



సంపుటి : 23 | సంచిక : 72 | ది.22-5-2024 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.3/-


# పారిశ్రామిక అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ పడాలి

## అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, మే 21 (వార్తాప్రభ) :** పారిశ్రామిక అభివృద్ధిలో తెలంగాణ ప్రపంచ దేశాలతో పోటీపడేలా విధానాలు ఉండాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ కు సంబంధించి మంగళవారం అధికారులతో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి తీసుకోవాల్సిన నూతన విధానాలపై పలు సూచనలు చేశారు. గత సమీక్షా సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలు, పనుల్లో పురోగతికి సంబంధించిన వివరాలను అధికారులు సీఎం కు వివరించారు. టెక్స్ టైల్స్ కు సంబంధించి రాష్ట్రంలోని పవర్ లూమ్, హ్యాండ్ లూమ్ కార్మికులకు ఉపయోగపడేలా కొత్త పాలసీని రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. పారిశ్రామిక అభివృద్ధికి సంబంధించి కొత్తగా ఆరు పాలసీలను రూపొందించనున్నట్లు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఎంఎస్ఎంఈ పాలసీ, ఎక్స్ పోర్ట్ పాలసీ, న్యూ లైఫ్ సైన్సెస్ పాలసీ, రివైజ్డ్ ఈవీ పాలసీ, మెడికల్ టూరిజం పాలసీ, గ్రీన్ ఎనర్జీ పాలసీలను రూపొందిస్తున్నామని సీఎంకు వివరించారు. ఎన్నికల కోడ్ ముగిసేలోగా పారిశ్రామిక పాలసీలను పూర్తిస్థాయిలో రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి ప్రపంచ దేశాల్లో ది బెస్ట్ పాలసీలను అధ్యయనం చేయాలని సూచించారు.

## ఏపీకి తప్పిన తుఫాన్ ముప్పు.

# దిశమార్చుకున్న అల్పపీడనం

**విజయవాడ,మే 21 (వార్తాప్రభ) :** నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడ నున్న అల్పపీడనం తుపానుగా బలపడేందుకు పరిస్థితులు అనుకూల ంగా ఉన్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇది తుపానుగా బలపడిన తర్వాత ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరాల వైపు పయనిస్తుందని అంచనా వేశారు. ఇదే జరిగితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తుపాను ముప్పు ఉండదని పేర్కొంది. అల్పపీడనం ఏర్పడ్డాక మరింత స్పష్టత వస్తుందని పేర్కొంది.

**కోస్తాలో చెదురుముదురు వర్షాలు...** బంగాళాఖాతంలో బుధవారం అల్పపీడనం ఏర్పడుతుందని వాతావరణ శాఖ అధికారులు ఇప్పటికే ప్రకటించారు. మరోవైపు ద్రోణి ప్రభావంతో రాబోయే నాలుగు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ఇవాళ పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు, రాయలసీమ జిల్లాల్లో తేలికపాటి వానలు పడతాయని తెలిపారు. 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని, పిడుగులు పడే అవకాశముందని హెచ్చరించారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.

**తెలంగాణాలోనూ తేలికపాటి వర్షాలు...** కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో నేడు వానలు పడుతాయని అధికారులు చెప్పారు.. బుధవారం భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, భువనగిరి, రంగారెడ్డి, మేడ్చల్ మలాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, హైదరాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, వనపర్తి, జోగులాంబ తదితర జిల్లాల్లో వానలు కురవచ్చని వివరించారు.



# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

● రైతులకు ఉప ముఖ్యమంత్రి భట్టి భరోసా..



**తెలంగాణ,మే 21 (వార్తాప్రభ) :** తెలంగాణలో గతకొద్ది రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట నీటి పాలైంది. ధాన్యం అమ్మేందుకు మార్కెట్లకు తీసుకొచ్చినా.. సరైన సౌకర్యాలు లేకపోవటంతో వర్షానికి తడిసి మొలకెత్తుతున్నాయి. దీంతో అన్నదాతలు పరేషాన్ అవుతున్నారు. ఈ నేపథ్యంలో రైతులకు తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గుడ్‌న్యూస్ చెప్పారు. తడిచిన ధాన్యం కూడా కొంటామని భరోసా ఇచ్చారు. ధాన్యం సేకరించిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేస్తామన్నారు. గాంధీభవన్ లో ఆయన నేడు మీడియాతో మాట్లాడుతూ, అకాల వర్షాలతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని వారిని ఆదుకుంటామని చెప్పారు. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వంపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని భట్టి సీరియస్ అయ్యారు. ఇది సరైన విధానం కాదని అన్నారు. అబద్ధాలు చెప్పడం బీఆర్ఎస్ నేతలకు అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు. సీజన్ కు 15 రోజుల ముందు నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరిచి వడ్లను కొంటున్నామని ఆయన వెల్లడించారు. గతంలో కంటే ఎక్కువగా 7,215 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం కంటే ఎక్కువగా తాము కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ఎక్కువ ధాన్యం కొనుగోలు చేశామన్నారు. కొన్న ధాన్యానికి కేవలం మూడు రోజులలోనే రైతుల ఖాతాలలో నగదును జమ చేస్తున్నామని చెప్పారు.. తడిచిన, మొలకెత్తిన ధాన్యాన్ని గత ప్రభుత్వం కొనలేదని భట్టి విమర్శించారు. తమ ప్రభుత్వంలో తడిచిన, మొలకెత్తిన ధాన్యానికి కూడా ఎంఎస్పీ ఇచ్చి కొంటామని అన్నారు. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని.. రైతులు ఆందోళన చెందాల్సిన పని లేదని అన్నారు. రైతులందరూ ధైర్యంగా ఉండాలని సూచించారు. అలాగే రైతన్నలు ఆధునిక సాంకేతిను అందిపుచ్చుకోవాలని.. వాతావరణ శాఖ సూచనలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటిని అనుసరించాలని కోరారు.

# మే 23 నుండి పాలిసెట్ అడ్మిషన్ల ప్రక్రియ

● సాంకేతిక విద్యా శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి ● జూన్ 7న సీట్ల కేటాయింపు, 10న తరగతుల ప్రారంభం



**విజయవాడ, మే 21 (వార్తాప్రభ) :** పాలిసెట్ 2024 అడ్మిషన్ల ప్రక్రియ మే 23వ తేదీ గురువారం నుండి ప్రారంభం అవుతుందని సాంకేతిక విద్యా శాఖ కమీషనర్, సాంకేతిక విద్య, శిక్షణా మండలి ఛైర్మన్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ ను బుధవారం విడుదల చేయటం జరుగుతుందన్నారు. అమరావతి లోని రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ కార్యాలయంలో మంగళవారం పాలిసెట్ ప్రవేశాలకు సంబంధించి విద్యా విషయక సమావేశం నిర్వహించారు. ప్రవేశాలకు సంబంధించిన విభిన్న అంశాలను చర్చించిన సమావేశం సంబంధిత ప్రక్రియకు అవసరమైన ప్రణాళికను ఖరారు చేసింది. ఈ సందర్భంగా నాగరాణి మాట్లాడుతూ ప్రవేశాలకు సంబంధించిన ఫీజు చెల్లింపు తదితర ఆన్ లైన్ ప్రక్రియకు మే 24వ తేదీ నుండి జూన్ 2వ తేదీ వరకు పది రోజుల పాటు అవకాశం ఉంటుందన్నారు. ధృవపత్రాల వెరిఫికేషన్ కు మే 27 నుండి జూన్ 3వ తేదీ వరకు ఎనిమిది రోజుల లోపు పూర్తి చేయవలసి ఉందన్నారు. ఐచ్చికాల నమోదుకు మే 31వ తదీ నుండి జూన్ 5వ తేదీ వరకు అవకాశం కల్పించామన్నారు. జూన్ 5వ తేదీన ఐచ్చికాల మార్పుకు అవకాశం ఉంటుందని , జూన్ 7వ తేదీన సీట్ల కేటాయింపును పూర్తి చేస్తామని కమీషనర్ వివరించారు. జూన్ పదవతేదీ నుండి 14వ తేదీ వరకు 5 రోజుల లోపు ప్రవేశాలు ఖరారు అయిన విద్యార్ధులు అయా పాలిటెక్నిక్ లలో వ్యక్తిగతంగా, ఆన్ లైన్ విధానంలోనూ రిపోర్టు చేయవలసి ఉంటుందన్నారు. జూన్ 10వ తేదీ నుండే రాష్ట్ర వ్యాప్తంగా తరగతులు ప్రారంభం అవుతాయని నాగరాణి పేర్కొన్నారు. ర్యాంకు కార్డులను వెబ్ సైట్ నుండి డౌన్ లోడ్ చేసుకోవచ్చని, ప్రవేశాల కౌన్సిలింగ్ కు సిద్దంగా ఉండాలన్నారు. పాలిసెట్ పరీక్షకు మొత్తం 1,42,035 మంది విద్యార్ధులు ప్రవేశ పరీక్షకు హాజరుకాగా, 87.61 శాతం మేర 1,24,430 మంది అర్హత పొందారు. బాలికలు 56,464 మంది పరీక్షకు హాజరుకాగా, 89.81 శాతం మంది, బాలురలో 85,561 మంది హాజరుకాగా 86.16 శాతం అర్హత గడించారు. సమావేశంలో సాంకేతిక విద్య శాఖ సంయిక్త సంచాలకులు వెలగా పద్మారావు, అదనపు కార్యదర్శి ఎస్ వి ఆర్ కె ప్రసాద్, రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ మండలి కార్యదర్శి రమణబాబు, చీఫ్ క్యాంప్ ఆఫీసర్ విజయకుమార్ , ఉపసంచాలకులు విజయ బాస్కర్, నేషనల్ ఇన్ ఫర్ మేటిక్ సెంటర్ అధికారులు పాల్గొన్నారు.

## సిట్ నివేదికపై ఈసీ ఆదేశాలు వస్తే ఏం చేద్దాం? : సీఎస్‌తో డీజీపీ భేటీ



**వెలగపూడి,మే 21 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ఎన్నికల రోజు, అనంతరం జరిగిన హింసపై సిట్ నివేదికను కేంద్ర ఎన్నికల సంఘానికి పంపిన నేపథ్యంలో సీఎస్ జవహర్‌రెడ్డితో డీజీపీ హరీశ్‌కు మార్ గుప్తా భేటీ అయ్యారు. మంగళ వారం సచివాలయంలో ఇద్దరు ఉన్నతాధి కారులు చర్చలు జరిపారు. సిట్ ప్రాథ మిక నివేదికపై ఈసీ నుంచి తదుపరి ఆదేశాలు వస్తే తీసుకోవాల్సి చర్యలపై ఇరువురు చర్చించినట్లు సమాచారం. ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు ఏర్పాటైన సిట్ దర్యాప్తులో పోలీసుల వైఫల్యాలు వెలుగుచూశాయి. పల్నాడు, తిరుపతి, అనంతపురం జిల్లాల్లో రెండు రోజులుగా విస్తృతంగా పర్యటించిన సిట్ బృందాలు 6 నియోజకవర్గాల పరిధిలో తీవ్ర హింసాత్మక ఘటనలకు సంబంధించి నమోదైన 33 కేసులను పరిశీలించాయి. వీటికి సంబంధించిన 150 పేజీల సమగ్ర నివేదికను సిట్ అధిపతి వినీత్ బ్రిజ్‌లాల్, ఎస్పీ రమాదేవి సోమవారం సాయంత్రం డీజీపీ హరీష్‌కుమార్ గుప్తాకు అందజేశారు. ఆయన ఈ నివేదికను ఎన్నికల సంఘానికి పంపించిన విషయం తెలిసిందే. దీంతో ప్రస్తుతం రాష్ట్రంలో సిట్ నివేదిక కలకలం రేపుతోంది. ఈసీ నుంచి ఎలాంటి ఆదేశాలు వస్తాయోనని పోలీసుశాఖలో తీవ్ర చర్చ జరుగుతోంది.

# తెలంగాణలోని 10 వర్సిటీలకు ఇన్‌ఛార్జి వీసీల నియామకం

- నేటితో ముగిసిన గత వీసీల పదవీ కాలం
- ఇన్‌ఛార్జి వీసీలుగా సీనియర్ ఐఏఎస్ అధికారుల నియామకం
- ఉస్మానియా యూనివర్సిటీకి దాన కిశోర్
- జేఎన్‌టీయూ బాధ్యతలను బుర్ర వెంకటేశ్‌కు అప్పగింత
- కాకతీయ యూనివర్సిటీ ఇన్‌చార్జి వీసీగా వాకాటి కరుణ





**హైదరాబాద్,మే 21 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని 10 యూనివర్సిటీలకు ఇన్‌ఛార్జి వీసీలుగా సీనియర్ ఐఏఎస్ అధికారులను నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. నేటితో గత వీసీల పదవీ కాలం ముగిసింది. బీఆర్ఎస్ సర్కార్ 2021 మే 22న పది వర్సిటీలకు వీసీలను నియమించింది. ఓయూ, కాకతీయ, జేఎన్‌టీయూ, శాతవాహన, మహాత్మాగాంధీ, తెలంగాణ, పాలమూరు, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, తెలుగు యూనివర్సిటీ, జవహర్‌లాల్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ వర్సిటీల వీసీల పదవీ కాలం ఇవాల్టితో ముగియడంతో సీనియర్ ఐఏఎస్ అధికారులను ఇన్‌ఛార్జి వీసీలుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఉస్మానియా యూనివర్సిటీకి దాన కిశోర్, జేఎన్‌టీయూ బాధ్యతలను బుర్ర వెంకటేశ్‌కు అప్పగించింది. కాకతీయ యూనివర్సిటీ ఇన్‌ఛార్జి వీసీగా వాకాటి కరుణ, అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ రిజ్వి, తెలంగాణ వర్సిటీకి సందీప్ సుల్తానియా, తెలుగు యూనివర్సిటీకి వీసిగా శైలజ రామయ్యర్ నియమితులయ్యారు. అలాగే మహాత్మా గాంధీ వర్సిటీకి నవీన్ మిట్టల్, శాతవాహన వర్సిటీకి సురేంద్ర మోహన్, జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్సుకి జయేశ్ రంజన్, పాలమూరు వర్సిటీ ఇన్‌ఛార్జి వీసీగా నదీం అహ్మద్‌ను నియమించింది.

# కూటమికి 300 కంటే ఎక్కువ సీట్లు.. సీఎం కేజ్రీవాల్



**ఢిల్లీ,మే 21 (వార్తాప్రభ) :** కూటమికి 300 కంటే ఎక్కువ సీట్లు వస్తాయని సీఎం కేజ్రీవాల్ జోస్యం చెప్పారు. 2024 పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన ఐదో దశ పోలింగ్ మే 20(సోమవారం) పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ మాట్లాడుతూ.. ఐదో దశ ఎన్నికలు విజయవంతంగా ముగిసిపోయాయి. తదుపరి రెండు దశల ఎన్నికలు జరుగుతున్న తరుణంలో జూన్ 4న మోడీ ప్రభుత్వం విడిపోయి, భారత కూటమి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయ బోతోందన్నారు. అలాగే ప్రస్తుతం ట్రెండ్ చూస్తుంటే భారత కూటమికి 300 కంటె ఎక్కువ సీట్లు వస్తాయన్నారు. అనంతరం బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు చేశారు.

# నర్సింగ్ ఉద్యోగులకు జీతాలేవీ.. ?
# రేవంత్ సర్కార్ ను నిలదీసిన హరీష్ రావు..



**హైదరాబాద్,మే 21 (వార్తాప్రభ) :** కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ఫైరయ్యారు. తమ ప్రభుత్వ హయాంలో జరిగిన రిక్రూట్‌మెంట్ ఘనతను కాంగ్రెస్ ప్రభుత్వం తన ఖాతాలో వేసుకుందని విమర్శించారు. ఉద్యోగిలిచ్చిన్లు క్రెడిట్ కొట్టిసిన రేవంత్ ప్రభుత్వం వారికి జీతాలు మాత్రం ఇవ్వటం లేదన్నారు. గత నాలుగు నెలలుగా వారికి జీతభత్యాలు ఆగిపోయాయని ఈ మేరకు ట్వీట్ చేశారు. 'బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన 7 వేల మంది నర్సింగ్ ఆఫీసర్ల రిక్రూట్మెంట్ ఘనతను తన ఖాతాలో వేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. నాలుగు నెలలుగా వారికి జీతాలు మాత్రం చెల్లించడం లేదు. ఎల్బీ స్టేడియం వేదికగా అట్టహాసంగా నియామక పత్రాలు అందించి గాలికి వదిలేసింది తప్ప, వారి జీత భత్యాల గురించి అస్సలు పట్టించుకోవడం లేదు. దీంతో డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలో నియమితులైన 4 వేల మంది నర్సింగ్ ఆఫీసర్లకు జీతాలు అందక అష్టకష్టాలు పడుతున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లిస్తున్నట్లులేని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పటికైనా వాస్తవాలు గుర్తించాలి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల జీతాలును తక్షణం చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాను.' అనిహరీశ్ రావు ట్వీట్‌లో పేర్కొన్నారు.

## 24 నుంచి పది సప్లిమెంటరీ పరీక్షలు.. షెడ్యూల్ విడుదల

**విజయవాడ, మే 21 (వార్తాప్రభ) :** పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 24వ తేదీ నుంచి జరుగనున్నట్లు పాఠశాల విద్య కమిషనర్ ఎస్. సురేష్ కుమార్, ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ దేవానంద రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం కమిషనర్ సురేష్ కుమార్ దేవానందరెడ్డితో కలసి అన్ని జిల్లాల విద్యాశా ఖాధికారులతో ఆన్‌లైన్ (వర్చువల్) మీటింగ్ నిర్వహించారు. పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. 24 నుంచి వచ్చే నెల జూన్ 3వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 685 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు. పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 1,61,877 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తెలిపారు. ఉదయం 9:30 నుంచి 12:45 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులను ఉదయం 8:45 నుంచి 9:30 మధ్యలో పరీక్షా కేంద్రంలోకి అనుమతించనున్నట్లు తెలిపారు. పరీక్షలు సజావుగా జరిగేలా 86 మంది ఫ్లయింగ్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేశామన్నారు. 24వ తేదీ ఫస్ట్ లాంగ్వేజ్, 25 సెకండ్ లాంగ్వేజ్, 27న థర్డ్ లాంగ్వేజ్, 28న గణితం, 29న ఫిజికల్ సైన్సు, 30న బయోలాజిక్ సైన్సు, 31న సోషల్, జూన్1,2 తేదీలలో ఓఎస్ఎస్‌సీ పేపర్ 1, 2 పరీక్షలను నిర్వహించనున్నట్లు కమిషనర్ సురేష్ కుమార్ తెలిపారు.

# ఏపీలో ఆరోగ్యశ్రీ సేవల నిలిపివేతకు హాస్పిటల్స్ అసోసియేషన్ నిర్ణయం

- బుధవారం నుంచి నిలిపివేస్తామని ప్రకటన
- పెండింగ్ బకాయిలు విడుదల చేయలేదన్న అసోసియేషన్




**విజయవాడ, మే 21 (వార్తాప్రభ) :** పెండింగ్ బకాయిలు విడుదల చేయాలంటూ చాలా కాలంగా డిమాండ్ చేస్తున్న ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్ అసోసియేషన్ కీలక ప్రకటన చేసింది. బుధవారం నుంచి ఆరోగ్యశ్రీ, ఉద్యోగుల ఆరోగ్య పథకం కింద అందిస్తున్న వైద్య సేవల నిలిపివేతకు నిర్ణయించామని అసోసియేషన్ సోమవారం ప్రకటించింది. ఆరోగ్యశ్రీ కింద రోగులకు అందించిన వైద్య సేవల బిల్లులను విడుదల చేయాలని, ప్రభుత్వం ఇంకా బకాయి బిల్లులను చెల్లించకపోవడాన్ని నిరసిస్తున్నామని పేర్కొంది. ప్రభుత్వం సుమారు రూ.1,500 కోట్ల వరకు బకాయిలు చెల్లించాల్సి ఉందని తెలిపింది. ఉద్యోగుల ఆరోగ్య పథకం కింద ప్రభుత్వం రూ.50 కోట్ల బిల్లులు మాత్రమే చెల్లించిందని అసోసియేషన్ ప్రస్తావించింది. రూ.530 కోట్ల బిల్లులను సీఎఫ్ఎంఎస్‌లో అప్‌లోడ్ చేశామంటూ ఈ నెల 2న అధికారులు చెప్పారని, కానీ ఇప్పటివరకు చెల్లించలేదని అసోసియేషన్ వాపోయింది. గతేడాది ఆగస్టు నుంచి ఈ బిల్లుల చెల్లింపులు ఆగిపోయాయని అసోసియేషన్ పేర్కొంది.

## వార్తాప్రభ - పంచాంగం

బుధవారము, మే 22, 2024

**రాహుకాలం** - 12:13 నుండి 13:51 వరకు

**యమగండం** - 07:20 నుండి 08:58 వరకు

**అమృత ఘడియలు** - 23:54 నుండి 01:36, మే 23 వరకు

**దుర్ముహూర్తం** - 11:34 నుండి 12:26 వరకు

**తిథి** - చతుర్దశి 18:48 వరకు

**నక్షత్రం** - స్వాతి 07:46 వరకు



## వార్తాప్రభ - రాశిఫలాలు




**రాశిఫలాలు 22 మార్చి 2024:**

ఈరోజంతా ధనలక్ష్మీ యోగం.. మిధునం, కుంభంతో సహా ఈ 5 రాశులకు అదృష్టం పెరగనుంది..! జ్యోతిష్యశాస్త్రం ప్రకారం శుక్రవారం రోజున చంద్రుడు సింహ రాశిలో సంచారం చేయనున్నాడు. ఈరోజు ద్వాదశ రాశులపై మాఘ నక్షత్ర ప్రభావం ఉంటుంది. ఇదే సమయంలో ధన లక్ష్మీ యోగం, రవి యోగం ఏర్పడనున్నాయి. ఈ శుభ యోగాల వల్ల కొన్ని రాశుల వారికి లాభదాయకంగా ఉంటుంది. మరికొన్ని రాశుల వారికి ప్రతికూల ఫలితాలు వచ్చే అవకాశం ఉంది. ఈ సందర్భంగా మేషం నుంచి మీన రాశుల వారికి ఏ మేరకు అదృష్టం రానుంది. 12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా ఆలోచనాత్మకంగా ముందుకు సాగాలి. మీరు కొందరు ప్రభావవంతమైన వ్యక్తులను కలుస్తారు. మీ సౌలభ్యం కోసం కొన్ని వస్తువులను కూడా కొనుగోలు చేయొచ్చు. కుటుంబ సభ్యులు మిమ్మల్ని ఆశ్చర్యపరుస్తారు. మీ హృదయం నుండి వ్యక్తుల గురించి మంచిగా ఆలోచిస్తారు. ప్రజలు దానిని మీ స్వార్థంగా పరిగణించొచ్చు. మీ సన్నిహితులతో మీ సాన్నిహిత్యం పెరుగుతుంది. మీరు అందరితో స్నేహపూర్వకంగా ప్రవర్తించాల్సి ఉంటుంది. లేకుంటే మీరు చెప్పే దాని గురించి ఎవరైనా చెడుగా భావించొచ్చు. తల్లి ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు సాధారణంగా ఉంటుంది. మీరు విదేశీ పర్యటనకు వెళ్లాలని ఆలోచిస్తున్నట్లయితే, మీ కోరిక నెరవేరుతుంది. మీరు ఎటువంటి ప్రమాదకర పనిని చేయకుండా ఉండాలి. వ్యాపారులు చేసే పనులు నిదానంగా సాగుతాయి. వారు కొన్ని విషయాలు ఆలస్యం కావొచ్చు. అధికారుల నుండి మీకు పూర్తి మద్దతు లభిస్తుంది. ఉద్యోగులు కార్యాలయంలో గొప్పతనాన్ని ప్రదర్శించడం ద్వారా, మీ జూనియర్ చేసిన కొన్ని తప్పులను కూడా క్షమించగలరు. బ్యాంకింగ్ రంగంలో పనిచేసే వ్యక్తులు కొన్ని పొదుపు పథకాలపై చాలా శ్రద్ధ చూపుతారు. న్యాయపరమైన విషయాల్లో అత్యంత జాగ్రత్త వహించాలి.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు అనేక రంగాల్లో సానుకూల ఫలితాలొస్తాయి. ఉద్యోగులు కార్యాలయంలో కొన్ని పనులకు ప్రశంసలు పొందొచ్చు. మీరు ఏదైనా ఆస్తి ఒప్పందాన్ని చాలా ఆలోచనాత్మకంగా చేయాల్సి ఉంటుంది. లేకుంటే మీరు సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ప్రేమ జీవితాన్ని గడుపుతున్న వ్యక్తులు తమ భాగస్వామితో ఏదో ఒక సమస్యపై వాగ్వాదానికి దిగొచ్చు. మీరు ఈ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. మీ స్నేహితుల నుండి ఏదైనా సహాయం కోరితే, దానిని సులభంగా పొందుతారు.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు మిశ్రమ ఫలితాలను పొందుతారు. మీ ప్రేమ మరియు ఆప్యాయత మీ కుటుంబసభ్యులతో ఉంటుంది. ఉద్యోగులు కార్యాలయంలో మంచి ఆలోచనతో అవకాశాలను సద్వినియోగం చేసుకుంటారు. రాజకీయ రంగంలో పనిచేసే వ్యక్తులకు ఈరోజు జీతం పెరుగుతుంది. మీ నాయకత్వ సామర్థ్యాలు పెరుగుతాయి. మీరు కొన్ని శుభ కార్యక్రమాలలో పాల్గొనే అవకాశాన్ని కూడా పొందొచ్చు. మీ స్నేహితుల్లో ఒకరిని కలుసుకోవచ్చు.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఒత్తిడి చాలా ఎక్కువగా ఉంటుంది. వ్యాపారం నెమ్మదిగా సాగడం గురించి మీరు ఆందోళన చెందుతారు. మీరు కొన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో కూడా పాల్గొంటారు. అదృష్టం మీకు పూర్తిగా మద్దతు ఇస్తుంది. మీ ప్రియమైన వారి సలహాలను పాటిస్తారు. మీ ఆధ్యాత్మికత కూడా పెరుగుతుంది. మీరు ఎవరినైనా ఎక్కువగా విశ్వసిస్తే, అతను లేదా ఆమె మీకు మరియు ఏదైనా పనిలో సమస్యలను తీసుకురావొచ్చు.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు కష్టపడి పని చేయాలి. మీ పిల్లల కెరీర్ గురించి ఆందోళన చెందుతారు. మీ వ్యక్తిగత విషయాలపై పూర్తి శ్రద్ధ వహించాలి. మీరు కొన్ని కొత్త ఒప్పందాల నుండి ప్రయోజనం పొందొచ్చు. లాటరీ లేదా స్టాక్ మార్కెట్‌లో డబ్బు పెట్టుబడి పెట్టే వ్యక్తులు ఎక్కువ డబ్బు పెట్టుబడి పెట్టకుండా ఉండాలి. లేకుంటే వారు సమస్యలను ఎదుర్కోవచ్చు. మీ జీవిత భాగస్వామి కోసం చిన్న పనిని ప్రారంభించొచ్చు. మీ తల్లిదండ్రుల ఆశీర్వాదంతో, కొన్ని ముఖ్యమైన పనులు పూర్తి చేయబడతాయి. ఇది మీకు సంతోషాన్ని ఇస్తుంది.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు చాలా ముఖ్యమైన రోజు. మీరు భాగస్వామ్యంతో ఏదైనా పనిని ప్రారంభిస్తే, మీ భాగస్వామిని సంప్రదించిన తర్వాతే ఏదైనా నిర్ణయం తీసుకోవాలి. ఉద్యోగం కోసం వెతుకుతున్న వ్యక్తులు ఈరోజు మంచి పనిని చేయొచ్చు. మీ చట్టపరమైన విషయాలలో ఏవైనా చాలా కాలంగా పెండింగులో ఉంటే, అది కూడా పూర్తి కావొచ్చు. మీరు చేసే లావాదేవీలలో జాగ్రత్తగా ఉండాలి. మీరు కుటుంబసభ్యుల నుండి కొన్ని శుభవార్తలను వినొచ్చు.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా విషయాల్లో ఉద్వేగానికి గురి కావాల్సి ఉంటుంది. ఉద్యోగులు కార్యాలయంలో కష్టపడి పని చేయాలి. మీకు ప్రమోషన్ కూడా వచ్చే అవకాశం ఉంది. సమాజంలో మీ గౌరవం పెరుగుతుంది. మీరు కొన్ని వ్యక్తిగత విషయాలలో జాగ్రత్తగా ఉండాలి. సామాజిక రంగాలలో పనిచేసే వ్యక్తులు వారి పనికి ప్రసిద్ధి చెందుతారు. మీ పాత తప్పులను పునరావృతం చేయకూడదు. లేకుంటే అది మీకు సమస్యగా మారొచ్చు.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఏదైనా పని చేసేటప్పుడు చాలా ఆలోచించాల్సి ఉంటుంది. మీ శత్రువులు కొందరు పనిలో మిమ్మల్ని వేధించడానికి ప్రయత్నిస్తారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయుల నుండి కొన్ని శుభవార్తలు వింటారు. పని వెతుక్కుంటూ అక్కడక్కడ తిరిగే వారికి మంచి పని వస్తుంది. సహోద్యోగులతో సన్నిహితంగా పని చేయడం ద్వారా మీరు మంచి ప్రయోజనాలను పొందుతారు. ఏదైనా ఆస్తిలో పెట్టుబడి పెట్టే ముందు, దాని నియమాలను జాగ్రత్తగా చదవాలి. మీ పెండింగ్ డబ్బును పొందాలని భావిస్తున్నారు.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఉద్యోగులు కార్యాలయంలో బాగా పని చేయడం ద్వారా పేరు సంపాదించడానికి అవకాశం పొందుతారు. మీ ఆర్థిక కార్యకలాపాలు కొన్ని ఊపందుకుంటాయి. ఇంటికి అతిథి రాకతో ఆనందంగా ఉంటారు. మీరు కొందరు స్నేహితులను కలుసుకోవచ్చు. వారితో మీ మనస్సులోని కొన్ని విషయాలను పంచుకోవచ్చు. ఈరోజు మీరు జాగ్రత్తగా ఉండాలి. మీ పెద్దల మాటలను గౌరవించాలి.

**కుంభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు మతపరమైన కార్యక్రమంలో పాల్గొనొచ్చు. దానధర్మాల పట్ల మీ ఆసక్తి కూడా పెరుగుతుంది. మీరు కొన్ని ముఖ్యమైన పనుల్లో పాల్గొనే అవకాశం ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న వ్యక్తులు కొన్ని శుభవార్తలను వింటారు. మీరు సోదరభావాన్ని ప్రోత్సహిస్తారు. మీరు ఆర్థిక విషయాల గురించి ఆందోళన చెందుతుంటే, అది మీకు ఉపశమనం ఇస్తుంది. మీ పిల్లలకు విలువలు, సంప్రదాయాలను బోధిస్తారు.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు సంతోషకరంగా ఉంటుంది. ఉద్యోగులు కార్యాలయంలో చాలా బాగా పని చేస్తారు. మీ సాంఘిక భావం కూడా పెరుగుతుంది. మీ కుటుంబ బాధ్యతలను చక్కగా నిర్వర్తిస్తారు. మీ కుటుంబంతో సంతోషకరమైన క్షణాలను గడుపుతారు. మీరు చర్చల ద్వారా అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తారు. మీరు దూరంగా నివసిస్తున్న కుటుంబసభ్యుడిని కలవొచ్చు. ఇది మీకు ప్రయోజనకరంగా ఉంటుంది.

# ప్రముఖ సంఘ సేవకులు మట్టా రాధాకృష్ణమూర్తి కి విశ్వదాత -2024 అవార్డు



**పెడన,మే 21 (వార్తాప్రభ) :** విశ్రాంత జిల్లా ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యా శాఖాధికారి ప్రముఖ సంఘ సేవకులు మట్టా రాధాకృష్ణమూర్తికి విశ్వదాత- 2024 అవార్డు లభించింది. కృష్ణా జిల్లా పామర్రు మండలం ఎలకుర్రు గ్రామానికి చెందిన విశ్వదాత కల్చరల్ ఫౌండేషన్ వారు ఈ అవార్డును అందజేశారు. సోమవారం సాయంత్రం గ్రామంలోని భ్రమరాంబ చెన్న మల్లికార్జున స్వామి వారి కళావేదికలో ఏర్పాటుచేసిన కార్యక్రమం లో ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఫౌండేషన్ కార్యదర్శి కాశీనాధుని నాగేశ్వరరావు ఈ అవార్డు అందజేశారు. అలాగే ప్రపంచ రచయితల సంఘం కార్యదర్శి జి వి పూర్ణ చందు ఉయ్యూరు ఆర్డీఓ డి రాజా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ అవార్డును గతంలో కళాతపస్వి కే విశ్వనాథ్ ప్రముఖ పాత్రికేయులు పొత్తూరి వెంకటేశ్వరరావు లాంటి ఉద్దండులు అందుకున్నారు. పెదదా పట్టడానికి సిద్ధంగా రాధాకృష్ణమూర్తి విద్యారంగం తో పాటు సామాజిక సేవా రంగంలో కూడా పని చేశారు. 1972 లో జూనియర్ లెక్చరర్ ఇన్ జువాలజీ న్యూ సైన్స్ కాలేజీ ఇన్ నారాయణ్ గూడా హైదరాబాద్ లో ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించిన ఆయన అనేక హోదాలలో పనిచేశారు. ఇంటర్మీడియట్ వృత్తి విద్యా శాఖాధికారి గా విజయనగరం జిల్లాలో పని చేస్తూ పదవి విరమణ చేసారు. అనంతరం అనేక సామాజిక సేవలు నిర్వహించారు. పెడన లో ఉచిత పాలిటెక్నిక్ శిక్షణా కేంద్రము నిర్వహణతోపాటు 24 కులములకు చెందిన నారగాని మంగమ్మ హిందూ స్మశాన వాటిక ఆక్రమణల నుండి కాపాడి ప్రహరీ గోడ నిర్మించారు. పెడన పట్టణములో ప్రముఖ విద్యా వేత్తగా పలు విద్యా సాంస్కృతిక సేవా కార్యక్రమములలో పాలు పంచుకోవడం జరుగుతుంది. సహాయ ఫౌండేషన్ మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ పెన్షనర్స్ సంఘం వంటి ప్రముఖ సంస్థల కార్యక్రమములలో పాలుపంచుకుంటూ విద్యార్థులకు వృద్దులకు సేవా కార్యక్రమములలో పాలు



పంచుకోవడం జరిగినది. పట్టణములో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో అడ్మిషన్స్ పెరిగే విధముగా విద్యార్థులను ప్రోత్సహించే కార్యక్రమములతో పాటు విద్యా సంస్థల అభివృద్ధి సంబంధ కార్యకలాపాలలో పాలుపంచుకున్నారు. ఉచిత కుట్టు శిక్షణా కంప్యూటర్ శిక్షణా సంబంధ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. ప్రస్తుతం విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. అధ్యక్షులు మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ పెడన శాఖ విద్యా విభాగం చైర్మన్ సహాయ ఫౌండేషన్ పెడన బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా అధ్యక్షులు,భట్ట జ్ఞాన కోటయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి గా భట్ట జ్ఞాన కోటయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(బంగ్లా స్కూల్)అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

# ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్సులోకి డాక్టర్ బండి శ్యామసుందరరావు

- లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు పొందిన మయూరి శ్యామ్ యాదవ్
- ఈ అవార్డ్ తో నా బాధ్యత మరింత పెరిగింది - మయూరి శ్యామ్ యాదవ్



**గూడూరు,మే 21 (వార్తాప్రభ) :** శ్రీకృష్ణ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరియు సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ రైల్వే డివిజన్ డి ఆర్ యు సిసి మెంబెర్ రొటేరియన్ డాక్టర్ బండి శ్యామ్ సుందర రావు(మయూరి శ్యామ్ యాదవ్) కి ఆయన చేసిన ప్రజాపాయోగా సేవ,సామా జిక మరియు కోవిడ్-19 సమయంలో విరివిగా సామాజిక,సేవ కార్యక్రమాలు చేసినందుకు గాను 'ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్' నందు 'లైఫ్ టైం అచీవ్మెంట్' అవార్డ్ పొందడం జరిగింది. ఈసందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ 2006వ సంవత్సరం నుంచి నేను ఈ సేవ కార్యక్రమాలు చేస్తున్నానని,ఈ అవార్డ్ రావడం నాకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని, అదే సమయంలో నాకు మరింత బాధ్యత పెరిగిందని ఆయన అన్నారు. ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రెసిడెంట్ నీలం, ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ నరేంద్ర గౌడ్ లకు ఈసందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. అదేవిధంగా ఆ దేవదేవుడు శ్రీకృష్ణ పరమాత్ముడు ఆశీస్సులతో నా తల్లిదండ్రులు కీ.శే.బండి వనమ్మ,కృష్ణయ్య దీవేనలు నా సతీమణి మహేశ్వరి మరియు కుటుంబ సభ్యులు అలాగే మయూరి స్వీట్స్ మరియు వనజా కృష్ణ కళ్యాణ మంటపం సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్లి విజయవంతం చేయగలగుతున్నానని మయూరి శ్యామ్ యాదవ్ అన్నారు.

# మొక్కలు నాటడం జీవితంలో భాగం కావాలి




**కాకినాడ,మే 21 (వార్తాప్రభ) :** మొక్కలు నాటడం జీవితంలో భాగం కావాలని జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు బి.వి.వి. సత్యనారాయణ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి, జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం పురస్కరించు కుని వేసవివినోదంలో పాల్గొన్న విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ పోటీల్లో 42మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈకార్యక్రమం జగన్నాధపురం గాంధీ విద్యానికేతన్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు బి.వి.వి. సత్యనారాయణ మాట్లడుతూ మొక్కలు నాటడం జీవితంలో భాగం కావాలన్నారు.ప్రకృతిలో ప్రతి జీవికి బ్రతికే హక్కుందన్నరు. ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ ప్రాంతీయ సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.ఈశ్వరరావు,ఎమ్.ప్రసాద్, ఎస్.సముద్ర పాల్గొన్నారు.

# ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు.. ఐదుగురికి తీవ్ర గాయాలు

**రైల్వేకోడూరు (అన్నమయ్య),మే 21 (వార్తాప్రభ) :** రైల్వేకోడూరు మండలం రాఘవరాజుపురం పంచాయతీలో మంగళవారం ఉదయం హెచ్‌పి పెట్రోల్ బంక్ వద్ద ఆగి ఉన్న లారీని కారు ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న ఐదు మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. హైదరాబాద్‌కు చెందిన ఓ కుటుంబం తిరుమల యాత్ర ముగించుకుని తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాద సమయంలో అక్కడే ఉన్న స్థానికులు వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి.. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అమర హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం అందరి ఆరోగ్యం నిలకడగా ఉందని ప్రమాదం లేదని అమర హాస్పిటల్ వైద్యుల బృందం తెలియజేశారు.

# రాజీవ్ గాంధీకి ఘన నివాళులు..



**కాకినాడ,మే 21 (వార్తాప్రభ) :** దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయము లో మంగళవారం నగర అధ్యక్షుడు దాట్ల గాంధీ రాజు ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు.కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెడన నియోజకవర్గంలో రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి



**పెడన,మే 21 (వార్తాప్రభ) :** దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని పెడన నియోజకవర్గంలో మంగళవారం నిర్వహించారు. నియోజకవర్గ కేంద్రం పెడన తో పాటు గూడూరు బంటుమిల్లి మండలాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీతోనే ఈ దేశ అభివృద్ధి ముడిపడి ఉందని నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి లింగాల సుధాకర్ రావు అన్నారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని చెప్పారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లోబోణీ కొడుతుందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ సి హెచ్ వి అప్పారావు గూడూరు బంటుమిల్లి మండల శాఖల అధ్యక్షులు చిత్రాల రమేష్ బాబు కట్టా నాగేశ్వరరావు మైనారిటీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి ఫిరోజ్ బేగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగి రమేష్ ఎండి జమీవుల్లా( భాష )తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాల సమాహారమే వేసవి విజ్ఞాన శిబిరం..

- గ్రంథాలయ అధికారి పి సంపత్ కుమార్





**విజయవాడ,మే 21 (వార్తాప్రభ) :** చిత్త రంజన్ గ్రేడ్-2 శాఖ గ్రంథాలయం, సత్య నారాయణ పురం నందు మంగళవారం సమ్మర్ క్యాంప్ లో భాగంగా విద్యార్థులచే నీతి కథలు, జి.కె , జాతీయ నాయకుల చరిత్రలు చదివించి చెప్పించడమైనదని. తదుపరి రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ టి. సుబ్బన్న మేథమెటిక్స్ లో శిక్షణ ఇవ్వడమైనది.కేంద్రియ విద్యాలయం సీనియర్ టీచర్ యం. అనురాధ ఇండియా మ్యాప్ గురించి వివరంగా ఉదాహరణలతో వివరించారు. స్టోరీస్ అడ్వైజర్ కె. కనక దుర్గా దేవి నీతి కథలు, మహానీయుల జీవిత చరిత్రలు, సంగీతం లో బేసిక్స్ గురించి వివరించారు. రిటైర్డ్ లెక్చరర్ బి. సావిత్రి చిన్నారులకు తెలుగు పదాలు అర్థాలు, యోగా, ధ్యానం లో శిక్షణ ఇవ్వడమైనది.గంథాలయాధికారి పి. సంపత్ కుమార్ మాట్లాడుతూ నైపుణ్యాల సమూహారమే వేసవి విజ్ఞాన శిబిరం అన్నారు. సామాజిక వర్గాల విద్య సాంస్కృతిక పురోగతికి వేదిక పౌరగంథాయాలు అన్నారు. ఈకార్యక్రమం లో గ్రంథాలయ అధికారి పి. సంపత్ కుమార్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొనడమైనది.

# ఆయన మాటలకు అర్థం విశ్వసనీయతే ప్రామాణికమా!

- మహిళల సైలెంట్ ఓటింగ్ ఎటువైపు?

(సర్వేశ్వర రావు)

**విస్సన్నపేట,మే 21 (వార్తాప్రభ) :** ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి ఐ ప్యాక్ సమావేశంలో విజయ దుందుభి తిరిగి మనమే మోగిస్తామని చెప్పటం పట్ల విశ్వసనీయతే ప్రధాన ప్రామాణికమని పలువురు అనుకుంటున్నారు. పలు బహిరంగ సభలలో కూడా మీ బిడ్డ అనే జగన్ మీ కుటుంబానికి మంచి చేశాడనుకుంటేనే మరల ఓటు వేయండి నేను సిద్ధం! మీరు కూడా సిద్ధమా! అని చెప్పటం వారిలో ఊపు తెప్పించటం ప్రతి ఒక్కరిని తమకు తాము తమ అంతరంగాలలో ప్రశ్నించుకునే పరిస్థితి వచ్చిందని పలు చోట్ల వినిపిస్తుంది. ముఖ్యంగా మహిళలు చిరు వ్యాపారులు పేదలు, మధ్యతరగతి ఆడపడుచులు వారిలో ట్రైలర్లు ,నాయి బ్రాహ్మలు, చేనేత ,మత్స్యకారులు ,రజకుల కుటుంబాలు ఉండటం వారికి ఆసరాగా ఆర్థిక చేయూత అందటం తో పాటు లాయర్లకు, పూజారులకు, మసీదు ప్రార్ధనా పెద్దలకు చర్చిల పాస్టర్లకు మరోవైపు వాహన మిత్ర పథకం ద్వారా పదివేల రూపాయలు అందిస్తూ ఉండటం టిప్పర్ ఓన్ టాక్సీ డ్రైవర్ల కుటుంబాలు తోడు కావడం టిడిపి ప్రభుత్వం వస్తే ఉచిత బస్ సర్వీస్ ఆటో కుటుంబాలకు ప్రాణ సంకటమవుతుందని వారు భయభ్రాంతులు కావటం ముఖ్యంగా మండుటెండలలో పింఛన్ కొరకు గ్రామ వాలంటీర్ వ్యవస్థ లేకపోవడంతో ఎన్నికల సమయం ముందు అవ్వ తాతలు, స్వల్ప వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత ,పద్మశాలి ,డప్పు కళాకారులు, హెచ్ఐవి బాధితులు ,పక్షవాత పీడితులు, కిడ్నీ వ్యాధిగ్రస్తులు, తల సేమియా బాధితులు వారందరూ కూడా జగన్ కొరకు సంసిద్ధమైనట్లు వైసీపీ సర్వేలో వారి వైపే భరోసాగా ఉన్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా కిడ్నీ వ్యాధిగ్రస్తులు దీర్ఘకాలిక రోగులు తమకు వచ్చే పదివేలు పోతాయని వైసిపి వైపే ఉన్నారంటున్నారు.ఏ పథకంనకు అర్హత లేని ఉద్యోగులలో 80 శాతం పైగా ప్రభుత్వ వ్యతిరేక ఓటు చేసినట్లుగా ఒక వర్గం సైపాలజిస్టులు అంచనా వేస్తున్నారు. కరోనా కష్టకాలంలో సైతం సచివాలయ వ్యవస్థ అనుసంధానంతో అన్ని ప్రభుత్వ పథకాలు అందించిన ఘనత తమ ప్రభుత్వానికి ఉన్నదని మానవతా దృక్పథంతో ఎవరు మరచిపోరని వైసిపి పార్టీ గెలుపుకు అఖిలాంధ్ర ఓటర్ దేవతల ఆదరణ భారీగా ఉన్నట్లు వైసీపీ శ్రేణులు భావిస్తున్నాయి. అదే సమయంలో పోలింగ్ సమయం దాటిన బారులు తీరిన మహిళా సైలెంట్ ఓటింగ్ తమది



మాత్రమేనని ఉచిత ఫ్రీబస్ మహాలక్ష్మి పథక మహత్యం అని సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు చదువుకునే పిల్లలకు ప్రతి సంవత్సరం ప్రతి ఒక్కరికి 15000, 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వరకు ప్రతి ఒక్క ఆడపడుచుకు మహిళకు 1500 రూపాయలు ప్రతినెల, వికలాంగుల 6000 ఇతర పింఛన్దారులకు 4000 ఏప్రిల్ మాసం నుండి పరిగణలో తీసుకొని అదనంగా 3000 ఎగ్రస్టా, వీటితోపాటు భూమిలేని నిరుపేదలకు సొంత ఇల్లు కలల సహకారం చేసుకునేందుకు మూడు సెంటుల స్థలం మరియు గృహ నిర్మాణ శాఖ సబ్సిడీ లోను తదితరాలు పొందేందుకే కూటమికే ఓటు వేశారని తమ్ముళ్లు కొందరు రాజకీయ మేధావులు అంచనా వేస్తున్నారు. మహాకవులు సైతం మహిళ హృదయం ఎంతో లోతైనదని ఆమె ఆలోచనలను కొలత వేయలేమని వైసీపీ ప్రభుత్వ పథకాలకు కృతజ్ఞతగా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేశారా లేక కూటమి మేనిఫెస్టో ప్రకారం రాబోయే పథకాలను తమ బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తమ పవిత్రమైన ఓటును వేసి కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపారా అన్న విషయం ఈవీఎంల బాక్సులలో నిక్షిప్తమై ఉన్న వాస్తవం తెలియాలంటే జూన్ 4 వరకు వేసి ఉండవలసిందేనని పలువురు అనుకుంటున్నారు.

# 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి టార్గెట్!!

- వర్క్ షాప్ కార్యక్రమంలో దిశా నిర్దేశం
- రక్షణ సూత్రాలకు ప్రధాన ప్రాధాన్యత
- ఎన్ వి కే శ్రీనివాస్, సింగరేణి డైరెక్టర్ పర్సనల్ అండ్ ఆపరేషన్స్

**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 21 (వార్తాప్రభ ప్రతినిధి)** 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి టార్గెట్ ఫిక్స్ చేసి సింగరేణి అధికారులకు దిశా నిర్దేశం చేశారు డైరెక్టర్ పర్సనల్ అండ్ ఆపరేషన్స్ ఎన్ వి కే శ్రీనివాస్. ఈ మేరకు మంగళవారం సింగరేణి బంగ్లాస్ ఏరియాలోని క్లబ్ లో "ఫ్యూచర్ ప్లాన్ టూ అచీవ్" పేరిట కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత రక్షణ సూత్రాలు తదితర అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ మాట్లాడారు డైరెక్టర్. రక్షణ సూత్రాలకు ప్రధాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గించి, ఉద్యోగుల హాజరు శాతం పెంచాలని, నూతన బొగ్గు గనుల ప్రారంభం తదితర అంశాలను క్లుప్తంగా వివరించారు. వర్క్ షాప్ కార్యక్రమంలో సింగరేణి రామగుండం రీజియన్ 1,2,మరియు 3, భూపాలపల్లి, బెల్లంపల్లి ఏరియాల జిఎంలు, ఉన్నత అధికారులు పాల్గొన్నారు.




# హెచ్ ఆర్ సి ఐ ద్వితీయ మహాసభలు విజయవంతం చేయాలి

**బెల్లంపల్లి మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మే 25న జరుగు హెచ్ఆర్సీఐ ద్వితీయ సభ విజయవంతం చేయాలనీ రాష్ట్ర అధ్యక్షుడు తిరుమల్ రావు ఒక ప్రకటన లో తెలిపారు...హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా ద్వితీయ వార్శికోత్సవ సభ ఆంధ్రప్రదేశ్ విశాఖపట్నం సింహాచలం సమీపంలోని ఎస్ఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు తెలంగాణా శాఖ అధ్యక్షుడు బేతి తిరుమల్రావు, పీఆర్ఓ బాస్కరి రాజేశంలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సభకు జాతీయ అధ్యక్షుడు చెన్నుపాటి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి నందం నర్సింహారావులు హాజరవుతారని పేర్కొన్నారు.

**IN THE COURT OF THE VII ADDL. SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA**
**O.S. 29/2024**

Between :-
Bellapu Siva Prasad
... వాది
And
1). Kurmala Srinivas
2). Sunkerla Rama Krishna
... ప్రతివాదులు
To
Sunkerla Rama Krishna
... ప్రతివాది నెం.2

పై దావాను వాది ప్రతివాదిపై దాఖలు చేసి యున్నారు. సదరు దావాలో ప్రతివాది నెం. 2 పై కోర్టు వారి ఎదుట హాజరు అగు నిమిత్తము ది. 27-6-2024వ తేదీకి వాయిదా వేసి యున్నారు. కావున ది. 27-6-2024వ తేదిన ఉదయం గం. 10-30 ని.లకు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల పై దావాను మీ వరోక్షమున తీర్మానింపబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

**బెల్లపు సత్యనారాయణ**
**K. వెంకటేశ్వరరావు**
న్యాయవాదులు
కస్తూరిబాయిపేట, విజయవాడ-10.
సెల్ నెం. : 9246472253, 9030785229.
20-5-2024

**IN THE COURT OF THE VII ADDL. SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA**
**I.A. 57/2024**
**In**
**O.S. 29/2024**

Between :-
Bellapu Siva Prasad
... Petitioner/Plaintiff
And
1). Kurmala Srinivas
2). Sunkerla Rama Krishna
... Respondents/Defendants
To
Sunkerla Rama Krishna
... Respondent No. 2/ Defendant No. 2

పై పిటిషన్/దావాను పిటిషనర్/Plaintiff, Respondent/Defendants పై దాఖలు చేసి యున్నారు. సదరు పిటిషన్లో/దావాలో Respondent No. 2/Defendant No. 2 పై కోర్టు వారి ఎదుట హాజరు అగు నిమిత్తము ది. 27-6-2024వ తేదీకి వాయిదా వేసి యున్నారు. కావున ది. 27-6-2024వ తేదిన ఉదయం గం. 10-30 ని.లకు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల పై పిటిషన్/దావాను మీ పరోక్షమున తీర్మానింపబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

**బెల్లపు సత్యనారాయణ**
**K. వెంకటేశ్వరరావు**
న్యాయవాదులు
కస్తూరిబాయిపేట, విజయవాడ-10.
సెల్ నెం. : 9246472253, 9030785229.
20-5-2024

## పబ్లిక్ నోటీసు

నా క్లయింట్ మచిలీపట్నం టౌన్, గొడుగుపేట శివారు కాసాని గూడెం కాపురస్తులు కాసాని కృష్ణమూర్తి (లేటు) గారి కుమారుడు కాసాని రాజు గారి సంజాయిషీ ప్రకారం యావన్మందికీ తెలియజేయునది ఏమనగా...

నా క్లయింట్ తెలంగాణ స్టేట్, కే.వి. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి, ఆలీండి కాలనీ, ఇన్ఫోసిటీ పెర్ల్, ప్లాటు నెంబర్ 405 కాపురస్తులు అడపా (లేటు) వీరేశ్వరరావు గారి కుమార్తెన్నూ, వివాహరీత్యా కోయ శ్రీనివాస చక్రవర్తి గారి భార్య అయిన కోయ వెంకట నాగ కళ్యాణి గారి వద్ద నుండి యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని కొనుగోలు చేయు నిమిత్తమై ఒప్పందం కుదుర్చుకుని ది. 10-05-2024న అగ్రిమెంట్ పొందియున్నారు. కావున సదరు షెడ్యూల్ ఆస్తిపై ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరములు ఉన్న యెడల ఈరోజు నుండి ఏడు రోజుల లోపు లిఖితపూర్వక ఆధారాలతో తెలుపగలరు. అట్లు రాని యెడల సదరు ఆస్తి నిస్సేచిత ఆస్తిగా భావించి నా క్లయింటు రిజిస్ట్రేషన్ పొందగలరు. దర్మిలా వచ్చు అభ్యంతరములు చెల్ల నేరవు మరియు నా క్లయింటును బైండు చేయజాలరు.

### ఆస్థి షెడ్యూలు :

కృష్ణా జిల్లా, మచిలీపట్నం సబ్ రిజిస్ట్రార్ వారి యిలాకా మచిలీపట్నం మండలం, మాచవరం శివారు, ఉల్లిపాలెం గ్రామంలో గల పోతేపల్లి గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన డోర్ నెంబర్ 1/35 నకు సమీపమున గల ఆర్ఎస్ నెంబర్ 27/4ఎ లో య.9.64 సెంట్లలో య. 0.04 సెంట్లు లేక 193.6 చ.గ.లు స్థలం. అందుగల డోర్ నెంబర్ 1-38 రు గల ఆర్.సి.సి. గ్రౌండ్ ఫ్లోర్, ఫస్టు ఫ్లోర్ డాబా, సెకండ్ ఫ్లోర్ రేకుల షెడ్డు ఇంటికి గల హద్దులు :

**తూర్పు** : సూదాని అద్దంకి ధనలక్ష్మి గారి స్థలం.
**దక్షిణం** : మీరువల్లి భాస్కరరావు వగైరాలు కలిసి రాజ వీధిలోనికి రాకపోకల నిమిత్తం ఏర్పాటు చేసుకున్న 12 అడుగుల వెడల్పు గల జాయింటు దారి.
**పడమర** : అనుముకొండ రామచంద్రబాబు గారి స్థలం.
**ఉత్తరం** : అనుముకొండ రవీంద్రనాధ్ బాబు గారి స్థలం.

ఈ హద్దుల మధ్య చ.గ. 193.6 లు స్థలం. అందుగల ఆర్.సి.సి. గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ డాబా, సెకండ్ ఫ్లోర్ రేకుల షెడ్డు ఇల్లు దాని తాలూకు యావత్తు పరికరములతో సహా.

**పి.ఎన్. మూర్తి**
అడ్వకేట్
మచిలీపట్నం. సెల్ నెం. 9390741447.
21-5-2024.

# మిఠాయి బండారులో నాణ్యత లేని ఫుడ్ ఐటమ్స్!!

- ప్రజల ప్రాణాలతో ఆటలాడుకుంటే చూస్తూ ఊరుకోం
- సమస్యను ప్రభుత్వాధికారుల దృష్టికి తీసుకెళ్తాం
- పెద్దపల్లి జిల్లా హ్యూమన్ రైట్స్ సభ్యులు



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 21 (వార్తాప్రభ ప్రతినిధి)**గోదావరిఖని బస్టాండ్ పక్కనగల మిఠాయి బండారులో నాణ్యత లేని ఫుడ్ ఐటమ్స్, గడువు ముగిసిన ఆహార పదార్థాలు అమ్ముతున్నారని ఆరోపించారు పెద్దపల్లి జిల్లా హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు వడ్లకొండ మహేందర్, పాలడుగుల కనకయ్య, నమతాబాద్ కిరణ్. సరదాగా సమోసా తిందామని షాపుకు వెళ్లితే ముక్కిపోయిన వాసన వస్తుండడంతో షాపు యజమానిని నిలదీయగా పొంతన లేని సమాధానం చెప్పినట్లు తెలిపారు. ప్రజల ప్రాణాలతో ఆటలాడుకుంటే చూస్తూ ఊరుకోం అని హెచ్చరించారు. కచ్చితంగా తీరు మార్చుకోవాలని నాణ్యమైన, పదార్థాలను మాత్రమే అమ్మాలని మరోసారి ఇలా చేస్తే సమస్యను ప్రభుత్వాధికారుల దృష్టికి తీసుకెళ్తాం అని అన్నారు. కల్తీ, నాణ్యతలేని, గడువు ముగిసిన పదార్థాలు తిని ప్రజలు అనారోగ్యం పాలైతే ఎవరు బాధ్యులు అని, ప్రభుత్వ సంబంధిత అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించాలి అని డిమాండ్ చేశారు.

# దొంగలకు దొంగలు రేషన్ డీలర్లు?!!

- కాసులకు కక్కుర్తి పడి అడ్డదారులు
- బియ్యం మాఫియాతో చేతులు కలిపిన చౌక ధరల దుకాణా దారులు
- 120 బస్తాల పీడీఎస్ రైస్ పట్టుకున్న పోలీసులు
- అదుపులో రెండు వాహనాలు, ఇద్దరూ నిందితులు




**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 21 (వార్తాప్రభ ప్రతినిధి)** దొంగలకు దొంగలుగా అక్రమ దందా కొనసాగిస్తున్నారు కొందరు రేషన్ డీలర్లు. కాసులకు కక్కుర్తి పడి అడ్డదారులు తొక్కుతున్నారు బియ్యం మాఫియా. బియ్యం మాఫియాతో చేతులు కలిపిన చౌక ధరల దుకాణా దారులు లబ్ధిదారులకు డబ్బులు ఇచ్చి బియ్యం తమ వద్దనే ఉంచుకొని ఇలా వీలు చిక్కినప్పుడల్లా ప్రతినెల మాఫియాకు అధిక ధరకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. తాజాగా బేగంపేట ప్రాంతానికి చెందిన పూలు దాసరి సంతోష్, తిరుపతి రాజ్ కుమార్ అనే ఇద్దరు 120 బస్తాల ప్రభుత్వ బియ్యం రెండు వాహనాలలో మహారాష్ట్ర ప్రాంతానికి తరలిస్తూ ఉండగా సివిల్ సప్లై అధికారులు, ఒకటవ పట్టణ పోలీసులు మాటు వేసి మిలీనియం క్రాస్ రోడ్ వద్ద పట్టుకున్నారు. ఈ నేపథ్యంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి స్టేషన్ హౌస్ ఆఫీసర్ ప్రకటన విడుదల చేశారు. ఇద్దరిని అరెస్టు చేసినట్లు, రెండు వాహనాలు సీజ్ చేసి పోలీస్ స్టేషనుకు తరలించినట్లు వివరాలు తెలిపారు. ఏది ఏమైనా ఎంతటి నిఘా ఉన్నప్పటికీ అక్రమార్కులు, మాఫియా దొడ్డిదారి తొక్కుతూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు. దొడ్డు బియ్యం అవసరంలేని లబ్ధిదారులు సైతం పది, పదిహేను రూపాయలకు కక్కుర్తి పడి ఆ బియ్యాన్ని అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారనేది వందకు వందశాతం వాస్తవమని చెప్పాలి.

# భారతదేశ అభివృద్ధి ధృవతార రాజీవ్ గాంధీ!!

- దేశ సౌభ్రాతృత్వం కాపాడటం కోసం ప్రాణాన్ని త్యాగం చేసిన మహనీయులు
- ఐటీ రంగానికి పునాదులు వేసిన విజనరీ లీడర్
- తిప్పారపు శ్రీనివాస్, గోదావరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 21 (వార్తాప్రభ ప్రతినిధి)** గోదావరిఖని పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు, గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తిప్పారపు మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ దేశానికి దిశ నిర్దేశం చూపిన మార్గదర్శకుడని, ఆధునిక భారతదేశానికి పునాదులు వేసి, అణగారిన బతుకుల్లో వెలుగులు నింపారని కొనియాడారు. భారతదేశ అభివృద్ధి ధృవతార రాజీవ్ గాంధీ అని, దేశ సౌభ్రాతృత్వం కాపాడటం కోసం ప్రాణాన్ని త్యాగం చేసిన మహనీయులు అని ప్రశంసించారు. ఐటీ రంగానికి పునాదులు వేసిన విజనరీ లీడర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ధీటి బాలరాజు, నగర మేయర్, పలువురు కాంగ్రెస్ కార్పొరేటర్లు, ఇటీవల పార్టీ తీర్థం పుచ్చుకొని కండువా కప్పుకున్న కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పన, పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తికి దృష్టి సారించండి.

## -కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులకు ఎమ్మెల్యే గాంధీ ఆదేశాలు



**శేరిలింగంపల్లి, మే 21 (వార్తాప్రభ)**:మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీ వాసులు పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగినది. దీనిపై ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించడం జరిగినది. ఈ సందర్భంగా ఆదిత్య నగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీ లో నెలకొన్న మంచి నీటి సమస్యను పరిష్కరించాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన సీసీ రోడ్ల ను వేయాలని,కరెంట్ అంతరాయం పై చర్యలు తీసుకోవాలని,ట్రాన్స్ఫార్మర్స్ మరియు విధి దీపాలను ఏర్పాటు చేయాలని,ఎమ్మెల్యే గాంధీ ని వినతి పత్రం ద్వారా కోరడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కాలనీ లో నెలకొన్న మంచి నీటి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని. ఎక్కువ ప్రెజర్ తో నీటి విడుదల చేస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండ మంచి నీరు వదలడం జరుగుతుంది అని,అదిత్య నగర్ లో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు చేస్తామని,విద్యుత్ అంతరాయం లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి సమస్య పరిష్కారానికి సత్వరమే చేపట్టేలా ప్రణాళికలు చేపట్టాలని,పనులు వెంటనే చేపట్టి ప్రజలకు ఉపశమనం కలిగేలా చూడలని,కొత్త రోడ్డు లో త్వరలోనే వీధి దీపాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తాడమని ఎమ్మెల్యే గాంధీ అధికారులకు తెలియచేసారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని,మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,ఆదిత్య నగర్ వాసులు ఖాసీం,లియకత్ అలీ,ఇమ్రాన్,మహమ్మద్ అమీర్,సర్ఫార్జ్ మోహిన్ ద్దీన్,మొయిజ్,గౌస్,ఫజల్, అస్లాం,జావేద్,సయ్యద్, ఏడుకొండలు,శ్రీనివాస్ రావు , దస్తగిరి,విశ్వనాథ్,తులసి ప్రసాద్,మహిళలు స్నేహ , పర్వీన్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్బంగా ఘననివాళులు



**కుత్బుల్లాపూర్ మే 21 (వార్తాప్రభ)** : మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్బంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో నియాజకవర్గ పలు డివిజన్ లలో మంగళవారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, ఐ ఎన్ టి యు సి నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు రాజీవ్ గాంధీ విగ్రహాలకు చిత్రపటాకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# మానవ హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరం నడుము కట్టాలి

## -హెచ్ఆర్ సి ఐ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ కె.వి.ఆర్



**విస్సన్నపేట మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మానవ హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరం నడుము కట్టాలని హెచ్ఆర్ సి ఐ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ కె.వి.ఆర్ ఎడ్యుకేషనల్ సోసైటీ అధినేత కే వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈనెల 25వ తేదీన విశాఖపట్నం సింహాచలం ఎస్ ఎస్ ఆర్ కళ్యాణ మండపం నందు జరుగు ద్వితీయ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హెచ్ఆర్సీఐ జాతీయ అధ్యక్షులు చెన్నుపాటి శ్రీకాంత్, జాతీయ ప్రధాన కార్యదర్శి నందం నరసింహారావు తదితరులు రానున్నారన్నారు. హెచ్ ఆర్ సి ఐ కి చెందిన పలు రాష్ట్రాల సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన చెప్పారు.

# శ్రీశ్రీశ్రీ తుల్జ భవాని అమ్మవారినీ దర్శించుకున్న కార్పొరేటర్ "రాగం"



**శేరిలింగంపల్లి,మే 21 (వార్తాప్రభ):**మహారాష్ట్ర తుల్జపూర్ లో కొలువైన "శ్రీశ్రీశ్రీ తుల్జభవాని" అమ్మవారిని దర్శించుకున్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్బంగా ఆలయ అధికారులు కార్పొరేటర్ ని ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో తుల్జభవాని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి మొక్కును చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు వారిని ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదములు అందజేశారు

# కాంగ్రెస్ నాయకుల నేతృత్వంలో రాజీవ్ గాంధీకి ఘన నివాళి, సేవా కార్యక్రమాలు



**శేరిలింగంపల్లి,మే 21 (వార్తాప్రభ):**నేడు రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి సందర్బంగా శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు మహిపాల్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ కొండాపూర్ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీలోని కొండాపూర్ డిస్ట్రిక్ట్ ఏరియా హాస్పిటల్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ కి ఘన నివాళులు అర్పించటం జరిగింది. ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి, కొండాపూర్ డిస్ట్రిక్ట్ ఏరియా హాస్పిటల్ నందు రోగులకు పలు రకాల పండ్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు,డివిజన్ అధ్యక్షులు,మహిళల అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కరణను అమలు చేసి దేశాన్ని ప్రపంచంలో ఉన్నతంగా నిలబెట్టిన రాజీవ్ గాంధీ.

## కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ నేర్తుత్వంలో రాజీవ్ కు ఘన నివాళి



**శేరిలింగంపల్లి,మే 21 (వార్తాప్రభ):**రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ మంగళవారం నల్లగండ్ల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్,హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ వి.పూజిత గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దేశానికి అతిపిన్న వయసులో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన నాయకుడు రాజీవ్ గాంధీ అని,యువతకు రాజకీయాల్లో మార్గదర్శకుడుగా నిలిచే నాయకుడు అని అన్నారు. ఓటింగ్ వయస్సును తగ్గించడం,పంచాయతీరాజ్,టెలికాం %ఒ% ఐటీ విప్లవం మరియు స్థిరమైన శాంతి ఒప్పందాలను బలోపేతం చేయడం వంటి బహుళ జోక్యాల ద్వారా - 21వ శతాబ్దంలో భారతదేశాన్ని మార్చారు,వారి అమరవీరునికి మా వినయపూర్వకమైన నివాళులు రోజు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు,డివిజన్ అధ్యక్షులు,మహిళల అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ఎడిటోరియల్

## వైసీపీ వర్సెస్ టీడీపీ మైండ్ గేమ్ పారట్లేదా ?

ఇది సోషల్ మీడియా యుగం. స్మార్ట్ ఫోన్ ఉన్న వాడి బుర్రలో ఒకేసారి పది సినిమాలు ఆడిస్తాడు. వ్యూహాలు ఎత్తుగడలూ అన్నీ కూడా ఈ రోజు బట్టబయలు అవుతున్నాయి. ఎవరు ఏ మాట అన్నారు దాని వెనక ఉన్న సీక్రెట్ ఏంటి అన్నది కూడా బహు చక్కగా విశ్లేషించడంలో సగటు జనం బాగా ముందున్నారు.దాంతో గత కాలం కాదు బాబోయ్ అని నేతలు తలలు పట్టుకుంటున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. ఒక రాజకీయ పార్టీ ఒక మాట అంటే అది నమ్మేసేందుకు కూడా ఎవరూ సిద్ధంగా లేని కాలం సాగుతోంది. ఇదిలా ఉంటే సాక్షాత్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఈసారి 151 ఎమ్మెల్యేల కంటే ఎక్కువగా అలాగే 22 ఎంపీల కంటే మిన్నగా సీట్లు గెలుచుకోబోతున్నామని భారీ స్టేట్మెంట్ ఇచ్చారు.అది ఆయన అన్ని రకాల సర్వేలను నివేదికలను దగ్గర ఉంచుకుని ఐ ప్యాక్ ప్రతినిధులతో భేటీ వేసిన అనంతారం ఫుల్ కాన్ఫిడెన్స్ తోనే చెప్పారని ఆ పార్టీ నేతలు అంటున్నారు. మా నాయకుడు మభ్యపెట్టే ప్రయత్నం ఎపుడూ చేయరని ఉన్నది ఉన్నట్లుగానే చెబుతారు అని కూడా అంటున్నారు.అయితే నిజానికి ఇది వైసీపీకి బూస్టింగ్ లాంటిది. కానీ ఇది ఆ పార్టీ శ్రేణులలో అనుకున్నంత ఉత్సాహం ఇవ్వడం లేదు అని అంటున్నారు. బడా నాయకులు కూడా దీనిని విశ్వసిస్తున్నారా అంటే డౌట్ అని అంటున్నారు. ఫైర్ బ్రాండ్ గా ముద్రపడిన వారు కీలక నేతలు సైతం మౌనం పాటిస్తూ ఉండడంతో ముఖ్యమంత్రి చెప్పినది మైండ్ గేమ్ కోసమా అన్న చర్చ కూడా మొదలైంది.అలా అనుకునే అంతా దానిని లైట్ తీసుకుంటున్నారు అని అంటున్నారు. అయితే సీఎం చెప్పిన తరువాత కూడా సోషల్ మీడియాలో వస్తున్న కామెంట్స్ పెడుతున్న పోస్టింగులు చూస్తే వైసీపీలో అంతర్లీనంగా గుభ గుభలాడుతున్నట్లుగానే ఉంది అని అంటున్నారు.మరో వైపు చూస్తే టీడీపీ విషయమూ అలాగే ఉంది. ఆ పార్టీ అధినేత చంద్రబాబు పోలింగ్ జరిగిన రోజే మేము గెలుస్తున్నామని ధీమాగా చెప్పారు. ఆ తరువాత నుంచి ఆ పార్టీ నేతలు సీనియర్లు నంబర్లతో సహా చెప్పారు. దీనిని కూడా టీడీపీ శిబిరం పెద్దగా పట్టించుకున్నట్లుగా లేదు అని అంటున్నారు. ఒకరికి ఒకరు పోటీగా చెప్పుకోవడానికి అంటున్నారు తప్ప గ్రౌండ్ రియాలిటీ అలా ఉందా అన్నదే తమ్ముళ్లకూ వస్తున్న సందేహంగా ఉందిట.ఇంకో వైపు జనసేన అయితే తాము డబుల్ డిజిట్ గెలుస్తామని చెబుతోంది. అయితే ఆ పార్టీ విశ్వాసం వ్యక్తం చేస్తున్నా క్షేత్ర స్థాయిలో ఎంతవరకూ పరిస్థితులు సహకరించాయి. ఓట్ల బదిలీ ఎలా జరిగింది అన్న దగ్గరే నేతలు ఆలోచనలు ఆగుతున్నాయట. మొత్తానికి మైండ్ గేమ్ అని గతంలో అద్భుతమైన ఆయుధంగా ప్రయోగించి ప్రత్యర్ధులను నిర్వీర్యం చేసేవారు. వారు మనిషి ఎదురుగా ఉన్న మెదడు మాత్రం ప్రత్యర్ధుల వ్యూహాలతో చిక్కుకుని విలవిలలాడేది. కానీ ఇపుడు అలాంటి పరిస్థితి లేదు అనే అంటున్నారు.నిజంగా కౌంటింగ్ రోజు ఫలితాలు వచ్చాక మాత్రమే నమ్ముతామని రెండు పార్టీల నుంచి వస్తున్న మాటగా ఉంది. అలాగే సగటు జనాలు కూడా తాజాగా వస్తున్న అంచనాలు కానీ ఇప్పటిదాకా వచ్చిన ప్రీ పోల్ సర్వేలు కానీ పెద్దగా పట్టించుకోవడం లేదు అనే అంటున్నారు. దీంతో సోషల్ మీడియా పుణ్యమాని మైండ్ గేమ్ కి కాలం చెల్లిందనే అంతా అంటున్నారు.


## బక్రీద్ సందర్భంగా జంతు పరిరక్షణ చట్టాల అమలు కోసం నోడల్ అధికారిగా బి పార్థసారథి నియామకం

### ఆదేశాలు జారీ చేసిన నగర పోలీస్ కమీషనర్ పి.హెచ్.డి.రామకృష్ణ



**విజయవాడ పశ్చిమ మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో బక్రీద్ సందర్భంగా జంతువుల అక్రమ రవాణా మరియు వధ మొదలగు నేరాలను అరికట్టాలనే ఉద్దేశంతో జంతు పరిరక్షణ చట్టాలను అమలుపరిచే దిశగా ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ వారి ఆదేశాల మేరకు ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ తరుపున ఒక ఏ.సి.పి.స్థాయి అధికారిని నోడల్ అధికారిగా నియమించడం జరిగింది. నగరంలో ఎక్కడైనా జంతువులపై జరుగుతున్న నేరాలు, హింసపై ఈ క్రింది తెలిపిన నోడల్ అధికారి కి సమాచారం ఇవ్వగలరు.అధికారి పేరు బి. పార్థసారథి అసిస్టెంట్ కమీషనర్ అఫ్ పోలీస్ఫోన్ నెంబర్: 9440627073. అని సి పి తన ప్రకటనలో పేర్కొన్నారు.దీనివలన నగరంలో జంతువులపై జరుగు హింసను అరికట్టవచ్చు, జంతువులను హింసించిన వారి జంతు సంరక్షణ చట్టం %ూష్-1960ాష్ం% క్రింద చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని సి పి హెచ్చరించారు.

## బసవేశ్వరునికి త్రయోదశి ప్రదోషకాల పూజలు



**గుంతకల్లు మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** త్రయోదశి రోజున బసవేశ్వనికి ప్రదోషకాల పూజలు నిర్వహించిన భక్తులు. అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని పేట లో వెలసిన శ్రీ బసవేశ్వరుని ఆలయం లో త్రయోదశి రోజున ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. సాయంత్రం 5 గంటల నుండి బసవేశ్వరునికి అభిషేకం, అర్చనలు, చేసారు. కార్యక్రమంలో కసాపురం దేవాలయ ట్రస్ట్ మాజీ సభ్యులు శ్రీ కొత్తూరు మల్లికార్జున, ఆలయ ధర్మకర్తలు చౌదరి విజయభాస్కర్, చౌదరి శివకుమార్లు, భక్తులు పాల్గొన్నారు

# టిడిపి నేతలపై దాడి చెయ్యటం హేయం!

- రంగన్నగూడెంలో 'ఆళ్ళ' ను పరామర్శించిన 'యార్లగడ్డ'



**విజయవాడ మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గన్నవరం నియోజకవర్గంలో ఓటమి భయంతోనే పోలింగ్ రోజున వైసీపీ శ్రేణులు కొత్తమల్లవల్లితో సహా అనేక గ్రామాల్లో టిడిపి నాయకులు పై దాడులు చేశారని, టిడిపి నేతలపై దాడిచేయటం హేయం అని గన్నవరం నియోజకవర్గం ఎన్డీఏ కూటమి టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. ఇటీవల కొత్త మల్లవల్లిలో జరిగిన ఎన్నికల సందర్భంగా వైసీపీ శ్రేణుల దాడికి గురైన రాష్ట్ర టిడిపి నేత ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావును రంగన్నగూడెంలో ఆయన నివాసంలో మంగళవారం టిడిపి నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా దాడికి సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రంగన్నగూడెం నుంచి యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ... శాసనసభ ఎన్నికలలో పోలింగ్ రోజున అసెంబ్లీ టిడిపి అభ్యర్థి అయిన నాకు, పార్లమెంట్ జనసేన అభ్యర్థి అయిన బాలసౌరి కి ఓటర్ల నుండి విపరీతమైన సానుకూల స్పందన ఉందని, అందువల్లే వైసీపీ శ్రేణులు ఈర్ష్యాఅసూయలతో దాడులు చేశారని, నియోజకవర్గంలో పోలింగ్ రోజున నాలుగైదు గంటలు నిలబడి ఎంతో సహనంతో ఓటర్లు ఓటు వేశారని దానివల్ల 84.80% పోలయ్యిందని, గన్నవరం నుంచి నాకు, మచిలీపట్నం పార్లమెంటు ఎన్డీఏ కూటమి జనసేన అభ్యర్థి వల్లభనేని బాలసౌరికి మంచి మెజార్టీ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గ టిడిపి పోల్ మేనేజ్మెంట్ కో-ఆర్డినేటర్ గా బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించిన 'ఆళ్ళ' పోలింగ్ రోజున కొత్తమల్లవల్లిలో వైసీపీ ఏజెంట్లు, ఎన్నికల కమిషన్ మార్గదర్శక సూత్రాల ప్రకారం ఓటర్లుగా నమోదైన మల్లవల్లి పారిశ్రామికవాడకు చెందిన ఓటర్లను ఓటు వెయ్యకుండా అడ్డుకున్నందుకు ఎన్నికల ఏజెంట్ గా అక్కడికి వెళ్లిన ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు పోలింగ్ ఆఫీసర్ ను వివరణ కోరి, ఓటర్ లిస్ట్ లో పేరు ఉన్న అందరికీ ఓటుహక్కు కల్పించాలని సూచించి అనంతరం మిగిలిన గ్రామాల్లో పోలింగ్ సరళిని పరిశీలించి బయటికి వచ్చే క్రమంలో వైసీపీ శ్రేణులు కర్రలతో, రాడ్లతో 'ఆళ్ళ' మీద దాడి చేయటాన్ని తీవ్రంగా ఖండించారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కొత్త మల్లవల్లిలో శాంతి భద్రతలను కఠినంగా అమలుపరుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగన్నగూడెం గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎంపీటీసీ సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు తుమ్మల ధశరధరామయ్య, ఎంపీసీఎస్ అధ్యక్షులు మొవ్వ శ్రీనివాసరావు, గ్రామ టిడిపి అధ్యక్షులు మొవ్వ వేణుగోపాల్, గ్రామ తెలుగు మహిళాఅధ్యక్షురాలు దోనవల్లి నాగశిరోమణి, మండల టిడిపి నాయకులు తుమ్మల ఉదయ్, కొండపల్లి వెంకటేశ్వరరావు, గండేపూడి నితీష్ కుమార్, స్థానిక టిడిపి నాయకులు పల్లగాని వీరాంజనేయులు, గరికపాటి శంకర్, కళ్ళే వెంకటేశ్వరరావు, బెజవాడ వెంకటకృష్ణారావు, కనకవల్లి శేషగిరిరావు, మందపాటి రాంబాబు, అలుగుల ఆనందబాబు, కొల్లి సత్యన్నారాయణ, తుమ్మల శ్రీనివాసరావు, కసుకుర్తి కృష్ణకిషోర్, ఆలూరు సురేష్, యువత నాయకులు ఆలపాటి రాంబాబు, కాట్రు సురేష్, వెనిగళ్ళ జ్ఞానశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం ఇటీవల హనుమాన్ జంక్షన్ లో జరిగిన పవన్ కళ్యాణ్ వారాహి యాత్రలో ప్రమాదానికిగురై మృతిచెందిన వెనిగళ్ళ శ్రీనివాసరావు కుటుంబసభ్యులను యార్లగడ్డ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.

# పి పి టి సిద్ధం చేయాలని డిఎం అండ్ హెచ్ఓ ఆదేశాలు!!!



**మచిలీపట్నం మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి )**జిల్లాలో అమలయ్యే వైద్య ఆరోగ్య శాఖ కార్యక్రమాలు ప్రతి వారం సమీక్షిస్తామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య అనుబంధ శాఖల అధికారులతో మంగళవారం కలెక్టర్ సమావేశం నిర్వహించి జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులు, పి హెచ్ సి ల పనితీరు, ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షించారు.తొలుత జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జే గీతా బాయి జిల్లాలో ప్రభుత్వ మెడికల్ కళాశాలతో పాటు 49 పి హెచ్ సి లు, మచిలీపట్నంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, గుడివాడలో ఏరియా ఆసుపత్రి, 13 అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లు, గ్రామాల్లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు వాటిల్లో పని చేసే వైద్యులు, సిబ్బంది, ఖాళీల వివరాలు కలెక్టర్ కు వివరించారు.జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు వాటి ప్రగతి గురించి కలెక్టర్ ఆరా తీశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలయ్యాక వైద్య ఆరోగ్యశాఖ వాటి అనుబంధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలపై క్షేత్రస్థాయి సిబ్బందితో ప్రతిరోజు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించాలని సంబంధిత వైద్యాధికారులకు సూచిస్తూ, తాను ప్రతి వారం వైద్య ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షిస్తానని అన్నారు. ముఖ్యంగా వైద్య సిబ్బంది క్యాడర్ వారీగా నిర్వర్తించాల్సిన విధులు, వారి పరిధిలో పారామీటర్లు వాటికి సంబంధించిన మొబైల్ యాప్, సాధించాల్సిన ప్రగతి గురించి జూన్ 18 న సమావేశం నిర్వహించి సమీక్షిస్తామన్నారు. ఈలోగా ఆయా సిబ్బంది కేడర్ వారీగా జాబ్ చార్టులు, వారికి నిర్దేశించిన విధుల గురించి ప్రణాళిక రూపొందించి పి పి టి సిద్ధం చేయాలని డి ఎం అండ్ హెచ్ ఓ ను ఆదేశించారు.ఏవైనా కోర్టు కేసులు ఉంటే కోర్టు ధిక్కరణకు అవకాశం లేకుండా ఎలాంటి ఆలస్యం కాకుండా సకాలంలో కౌంటర్లు వేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ సతీష్, టి బి, మలేరియా తదితర వైద్య విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# దుర్గ గుడిపై అభివృద్ధి పనులు పరిశీలించిన టెక్నికల్ కమిటీ నిపుణులు



**విజయవాడ పశ్చిమ మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, ఇంద్రకీలాద్రిపై ప్రస్తుతం దేవస్థానం నందు కొండ క్రింద మరియు పైన జరుగుచున్న అభివృద్ధి పనులను





మంగళవారం టెక్నికల్ కమిటీ నిపుణులు ఆర్.కొండలరావు ఆధ్వర్యంలో టెక్నికల్ సభ్యులు - సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీ, విజయవాడ యొక్క సివిల్ డిపార్ట్మెంట్ డీన్ ప్రొఫెసర్ పాండురంగా రావు , ప్రొఫెసర్ రమేష్ కుమార్ , పి త్రిమూర్తి రాజు , ఎస్ శ్రీనివాస్ , చీఫ్ ఇంజినీర్, దేవాదాయ శాఖ, అధికారుల బృందం ఆలయ కార్యనిర్వాహణాధికారి కె ఎస్ రామరావు , ఆలయ కార్యనిర్వాహక ఇంజినీరింగ్ బృందంతో కలిసి జరుగుచున్న పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఆలయ ఈవో, ఇంజినీరింగ్ బృందం వారికి తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్ లింగం రమాదేవి , డి ఈ ఈ లు, ఏ ఈఈ లు మరియు ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత.

**గన్నవరం, మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ గన్నవరం సబ్ స్టేషన్ పరిధిలో 11కె.వి ఆర్టీసీ ఫీడర్ రేపు అనగా మే 23, ఉదయం 7:00 నుంచి 11:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి. హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు , హరిజనవాడ, గ్యాస్ కంపెనీ ఏరియా, ఆర్టీసీ బస్టాండ్ ఏరియా, విద్యానగర్, శ్రీనగర్ కాలనీ, ఎమ్మార్వో ఆఫీస్ ఏరియా, బిఎస్ఎన్ఎల్ ఆఫీస్, గాంధీ బొమ్మ సెంటర్, బుద్ధ వరం రోడ్డు, గౌడ్ పేట. ఎండిఓ ఆఫీస్ ఏరియా, మదర్ తెరిసా కాలనీ, మల్లికార్జున స్కూల్ రోడ్డు, ఆ ప్రాంతాలలో సరఫరా నిలిపి వేయబడును. కావున గృహ వినియోగదారులు . వ్యవసాయ వినియోగదారులు..వ్యాపార వినియోగదారులు.. పరిశ్రమల వినియోగదారులు అందరూ సహకరించగలరని వారు కోరారు.

# శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి జయంతి!!!



**మచిలీపట్నం మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి జయంతి సందర్భంగా బందరు మండలం పెదకరగ్రహారం బుధవారం మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. కావున శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం నందు నిర్వహించు అన్న సమారాధనలో భక్తుల ందరూ పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి జయప్రదం చేయవలసిందిగా కోరారు. భక్తులందరిని ఆహ్వానించువారు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ చైర్మన్ బొర్రా నరేష్ కమిటీ సభ్యులు.

# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ కి నివాళులు



**విస్సన్నపేట మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండల కేంద్రంలో గాంధీ బొమ్మ సెంటర్ నందు స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గోళ్ళ వెంకట గురునాథరావు ఆఫీసు నందు రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి కార్యక్రమంలో భాగంగా పూలదండ వేసి నివాళులు అర్పించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడ్డల రాంబాబు , గోళ్ళ వెంకట గురునాధరావు మాజీ ఎంపీటీసీ పెండెం నాగేశ్వరరావు గొల్ల కోటేశ్వరరావు గుడ్డల శ్రీనివాసరావు, వెంకట ముత్యం, పగుట్ల శాంతభూషణం, ఎర్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఔత్సాహిక క్రికెటర్లు కి నిత్యం అండగా ఉంటా

## క్రికెట్ టీంకు కార్పొరేటర్ హర్షద్ ఆర్థిక సాయం





**విజయవాడ పశ్చిమ మే 21: (వార్తా ప్రభ ప్రతినిధి)** యువత క్రీడారంగంలో రాణించి దేశానికి మంచి పేరు తేవాలని 54 వ డివిజన్ కార్పొరేటర్ హర్షాద్ అన్నారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో షణ్ముఖ సహారా క్రికెట్ టీంకు 40 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని, అలాగే క్రికెట్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా హర్షాద్ మాట్లాడుతూ క్రికెట్లో భారతదేశానికి మంచి పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని అన్నారు. ఔత్సాహిక క్రికెటర్లు కి నిత్యం అండగా వుంటానన్నారు.యువతి యువకులు ఎక్కువగా క్రికెట్ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. మన దేశం నుంచి అత్యుత్తమ క్రీడాకారులు క్రికెట్లో రాణిస్తున్నారని ఆయన అన్నారు. క్రీడా రంగానికి సంబంధించి క్రికెట్ ఆటలో యువత ను ఎక్కువగా ప్రోత్సహించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు క్రికెట్ క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకాలను చదవటమే కాక మననం చేసుకున్నప్పుడే పూర్తి పరిజ్ఞానం అందుతుంది.

## -గ్రంథాలయ అధికారి రమాదేవి

**విజయవాడ మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఠాగూర్ గ్రంథాలయం నందు వేసవి విజ్ఞాన కేంద్రం లో భాగంగా ఈరోజు గ్రంథాలయాధికారి



కె.రమాదేవి విద్యార్థులతో పుస్తక పఠనం చేయించి విద్యార్థులతో చదివించటం జరిగినది. ఆమె మాట్లాడుతూ పిల్లలు ఎక్కువగా పుస్తకాలు చదవడంతో



పాటు మననం చేసుకోవాలని అప్పుడే పూర్తి పరిజ్ఞానం వస్తుందని తెలిపారు. విద్యార్థులతో నీతి కథలు చదివించటం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ స్కూల్స్ విద్యార్థులు మరియు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ 33 వర్ధంతి వేడుకలు.

- ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు గాలి బాలాజీ.



**కూకట్ పల్లి మే21 (వార్తాప్రభ):** మాజీ ప్రధానమంత్రి దివంగత నేత రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి సందర్భంగా మంగళవారం కె పి హెచ్ బి కాలనీ రాజీవ్ రోటరీ లో గల రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద వారికీ పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి సేవలను గుర్తు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గాలి బాలాజీ మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలలో తనదైన ముద్ర వేసి బికారి హటావో నినాదంతో భారతదేశంలో పేదరికాన్ని నిర్మూలించాలని 21 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలని, దేశానికి వారు చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో టీ.పి.సి.సి కార్యదర్శి గాలి బాలాజీ,114 డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్,గంధం రాజు,పి అర్ నాయుడు,పొడుగు అప్పారావు, మాఖ్దూమ్,బచ్చు మల్లి,రామారావు,రంగస్వామి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులపై పోలీస్, మున్సిపల్ అధికారులు విరుచుకుపడడం అన్యాయం

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి మే 21 (వార్తాప్రభ):** కె.పి.హెచ్.బి. కాలనీలోని లులు మాల్ కు వత్తాసు పలుకుతూ ట్రాఫిక్ పోలీసులు జిహెచ్ఎంసి అధికారులు చిరు వ్యాపారులపై ప్రతాపం చూసి వారి వ్యాపారాలను తీసివేశారని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆరోపించారు. గత 30 సంవత్సరాలుగా వీధి వ్యాపారాలు చేసుకుంటున్న చిరు వ్యాపారుల పైన అధికారులు కర్కషంగా వ్యవహరించి సోమవారం రోజున ఫుట్ పాత్ ఆక్రమణ పేరిట ఎటువంటి సమాచారం లేకుండా సుమారు 200 కుటుంబాలకు చెందిన వ్యాపారాలను తొలగించడం పట్ల కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళవారం సంఘటన స్థలానికి చేరుకొని బాధితులను పరామర్శించారు.ఎన్నో ఏళ్లుగా జీవనం సాగిస్తున్న వీరి కుటుంబాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా కనీసం సమాచారం ఇవ్వకుండా ఇలాంటి చర్యలు ఎలా చేపడుతారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పక్కనే ఉన్న లులు మాల్ కి కొమ్ము కాసే విధంగా స్థానిక ట్రాఫిక్ సిఐ తో పాటు జిహెచ్ఎంసి అధికారులు వారికి లబ్ధి చేకూరుస్తున్నారని దీనిపైన సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తానని తెలియజేశారు. వెంటనే అధికారులు స్పందించి దీనిపైన తగు చర్యలు చేపట్టకపోతే బాధిత కుటుంబాలకు తాను అండగా ఉండి వారి సమస్యను తీర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# పిన్నెల్లి ఏ తప్పూ చేయకపోతే ఎందుకు పారిపోయారు?- జూలకంటి బ్రహ్మారెడ్డి

**గుంటూరు మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి):** హింసను ప్రేరేపించేలా అనేక వేదికల్లో మాచర్ల వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని టీడీపీ నేతలు లావు శ్రీకృష్ణదేవరాయలు, జూలకంటి బ్రహ్మారెడ్డి ఆరోపించారు. గుంటూరులో వారు మీడియా సమావేశం నిర్వహించారు. పల్నాడు జిల్లాలో హింసపై ముందుగానే అప్రమత్తం చేశాం. ఈసీ, జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశాం. ఈసీ కేవలం సమస్యాత్మక ప్రాంతాలను ప్రకటించి మౌనంగా ఉంది. ఎన్నికల తర్వాత దాడులు చేస్తామని పిన్నెల్లి పదేపదే హెచ్చరించారు. ఆయన వ్యాఖ్యలపై పోలీసులు చర్యలు తీసుకోలేదు. ఎన్నికలు పూర్తయ్యాక పిన్నెల్లిని పోలీసులు గృహనిర్బంధం చేశారు. అయినా తప్పించుకుని హైదరాబాద్ పారిపోయారు. అక్కడ మీడియాతో మాట్లాడినా పిన్నెల్లిపై చర్యలు లేవు. ఆయనపై పోలీసులు ఇప్పటి వరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పిన్నెల్లి ఏ తప్పూ చేయకపోతే ఎందుకు పారిపోయారు? ఆయన ఇంట్లో ఆయుధాలు ఎందుకు ఉన్నాయో చెప్పాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీలపై మాచర్లలో దాడులు చేశారు.



ప్రభుత్వం ఇచ్చిన భూములను పిన్నెల్లి కబ్జా చేశారు. మాచర్ల నియోజకవర్గంలో వైకాపా మూకలు దాడులు చేశాయి. ఈ దాడుల్లో 74 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీలు గాయపడ్డారు. దాడి చేసి పోలీసు అధికారులకు కులం అంటగట్టి మాట్లాడతారా? అధికారుల జాబితా పంపింది. నియమించింది మీ ప్రభుత్వమే కదా? అని జూలకంటి ప్రశ్నించారు.పిన్నెల్లి పుట్టిన రోజు వేడుకలకు పోలీసులు వెళ్లారు : ప్రజలు భారీగా తరలివచ్చి వైసీపీకి వ్యతిరేకంగా ఓటు వేశారు. 85 శాతానికిపైగా పోలింగ్‌తో వైసీపీ తట్టుకోలేకపోతోంది. ఆ పార్టీ దాడుల్లో గాయపడిన వారికి నేర చరిత్ర లేదు. టీడీపీ తరపున ఏజెంట్లుగా కూర్చోవడమే వారు చేసిన తప్పా? రెంటాలలో ముంజులపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ముగ్గురు సీఐలు, ఎస్ఐలు పిన్నెల్లి పుట్టిన రోజు వేడుకలకు వెళ్లారు. నేను ఎంపీగా ఎప్పుడూ అధికార దుర్వినియోగానికి పాల్పడలేదు. ఎలాంటి చర్యకైనా నేను సిద్ధం. నా ఫోన్లు కూడా ఇస్తా. మాచర్ల దాడులకు వైసీపీ అనుకూల పోలీసు అధికారులే కారణమని శ్రీకృష్ణదేవరాయలు ఆరోపించారు

# ఈనెల 24వ తేదీ నుండి జరగనున్న ఇంటర్ సప్లిమెంటరీ, పదో తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను ప్రకడ్బందీగా, కట్టుదిట్టంగా నిర్వహించాలి

- జిల్లా రెవెన్యూ అధికారి వి. శ్రీనివాసరావు అధికారులను ఆదేశం





**విజయవాడ పశ్చిమ మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక కలెక్టరేట్ పింగళి వెంకయ్య స్పందన సమావేశ మందిరంలో మంగళవారం డిఆర్ఓ వి. శ్రీనివాసరావు ఇంటర్మీడియట్, పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనెల 24వ తేదీ నుండి జూన్ నెల 1 వ తేదీ వరకు ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు, అదేవిధంగా ఈనెల 24 తేదీ నుండి జూన్ మూడో తేదీ వరకు పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు 54 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, మొదటి సంవత్సరం 28,668 మంది విద్యార్థులు, రెండవ సంవత్సరం 6,545 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారన్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జూనియర్ ఇంటర్ పరీక్షలు, మధ్యాహ్నం 2-30 గంటల నుండి సాయంత్రం 5-30 గంటల వరకు సీనియర్ ఇంటర్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు 6,702 మంది రెగ్యులర్, ప్రైవేట్ విద్యార్థులు పరీక్షలు రాయనున్నారన్నారు. వీరికి 35 సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. 35 మంది చీఫ్ సూపరిండెంట్లు, మూడు ఫ్లయింగ్ స్క్వాడ్లు, నలుగురు రూట్ ఆఫీసర్ల ను నియమించామన్నారు. పరీక్షలు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:45 నిమిషాల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ విధించటంతో పాటు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో మాస్ కాపీయింగ్, ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా పటిష్ట ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లను మూసి వేయించాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు కూడా పరీక్షలు జరిగే సమయంలో నిరంతరం పర్యవేక్షించాలన్నారు పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షల నిర్వహణను పర్యవేక్షించేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వెబ్ క్యాస్టింగ్ ద్వారా పరిశీలించాలన్నారు. పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు వీలుగా విద్యార్థులకు ఆయా రూట్లలో ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. తపాలా కార్యాలయం ద్వారా జవాబు పత్రాలను స్పీడ్ పోస్ట్ లో పంపేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఇంటర్మీడియట్, పదో తరగతి అడ్వాన్సుడ్ సప్లిమెంటరీ పరీక్షలను జిల్లాల విజయవంతంగా నిర్వహించాలని డిఆర్ఓ వి.శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిస్ట్రిక్ట్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సి ఎస్ ఎస్ ఎన్ రెడ్డి, డీఈవో యు. వి. సుబ్బారావు, పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ కె వి ఎన్ కుమార్, డీఈసీ సభ్యులు శ్రీరామ్ మూర్తి, వెంకట్రావు, ఆర్యపత్ ఉన్నారు.

# స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద మూడంచెల బందోబస్తు..

## -ఓట్ల లెక్కింపు పారదర్శక, ప్రశాంత వాతావరణంలో జరిగేలా అందరూ సహకరించాలి -విజయవాడ పోలీస్ కమిషనర్ పీహెచ్‌డీ రామకృష్ణ

**విజయవాడ పశ్చిమ, మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి):** ఎన్నికలు అనంతరం ఈవీఎంలు భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల బందోబస్తు ఏర్పాటు చేసినట్లు విజయవాడ పోలీస్ కమిషనర్ పీహెచ్‌డీ రామకృష్ణ వెల్లడించారు. నగరంలోని కమిషనర్ కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఎన్నికల అనంతరం హింస ఎక్కడా చెలరేగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఫలితాలు వచ్చిన తర్వాత కూడా అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పట్టణ ప్రాంతాలతో పోలిస్తే గ్రామాల్లోనే ఎక్కువగా ఘర్షణలు జరిగాయన్నారు. ఓట్ల లెక్కింపు పారదర్శక, ప్రశాంత వాతావరణంలో జరిగేలా అందరూ సహకరించాలని కోరారు. శాంతి, భద్రతలపరంగా సమస్యలు సృష్టించిన 109 మందిని గుర్తించామనీ, త్వరలో వారిని బైండోవర్ చేస్తామని వివరించారు. పది మందిపై పీడీ యాక్ట్ ప్రయోగిస్తామన్నారు. ఏడుగురిని నగర బహిష్కరణ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈవీఎంలు భద్రపర్చిన నిమ్రా, నోవా కళాశాలల్లో స్ట్రాంగ్ రూమ్‌లను ఏర్పాటు చేశామని వాటికి మూడంచెల భద్రత కల్పించామన్నారు. స్ట్రాంగ్ రూమ్‌ల పరిసర ప్రాంతాలను నో ఫ్లయింగ్ జోన్‌గా ప్రకటించినట్లు తెలిపారు. స్ట్రాంగ్ రూమ్స్ ఏరియా నుండి రెండు కిలోమీటర్ల మేర రెడ్ జోన్ అమల్లో ఉంటుందని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి అయిన కలెక్టర్ జారీ చేసిన ధ్రువీకరణ పత్రం ఉన్న వ్యక్తులు, ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులకు, ఏజెంట్లకు మాత్రమే స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించేందుకు అనుమతి ఉందన్నారు. స్ట్రాంగ్ రూంలోకి వెళ్లేముందు, తిరిగి వచ్చేముందు వివరాలను లాగ్ బుక్‌లో రాయాల్సి ఉంటుందన్నారు. 29 స్ట్రాంగ్ రూంలను అనుసంధానం చేస్తూ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటిని ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బందిని అప్రమత్తం చేసేలా చర్యలు చేపట్టామన్నారు. ఎన్నికలు ముగిసిన అనంతరం జరిగిన సంఘటలను దృష్టిలో పెట్టుకొని అన్ని డివిజన్లలో పికెట్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. సెక్షన్ 144తో పాటు పోలీస్ యాక్ట్ 30 అమల్లో ఉండడంతో కమిషనరేట్ పరిధిలో పోలీసులు అనుమతి లేకుండా ఎలాంటి సభలు, సమావేశాలు, ఊరేగింపులు, నిరసనలు, ధర్నా కార్యక్రమాలు చేపట్టరాదని తెలిపారు. వదంతులు నమ్మి ఎవరూ గొడవలకు పాల్పడవద్దని సూచించారు. ఏవైనా అనుమానాలుంటే పోలీసులను సంప్రదించి రూఢి చేసుకోవాలని సీపీ రామకృష్ణ స్పష్టం చేశారు. అదేవిధంగా సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య ప్రచారాలను ఎవరూ నమ్మొద్దన్నారు. పెట్రోల్ బంకుల్లో డబ్బాలు, క్యాన్‌లలో పెట్రోల్ అమ్మకాలపై నిషేధం ఉందన్నారు. బాణాసంచా అమ్మడం, కాల్చడం.. ఎన్నికల



నియమావళి ఉల్లంఘించినట్టేనని వాటి తయారీ, విక్రయదారులకు ఇప్పటికే నోటీసులు జారీ చేశామన్నారు. సామజిక మాధ్యమాల్లో ఎవరైనా విష ప్రచారం చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియా పర్యవేక్షణ కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ బృందాన్ని మరింత విస్తరించామన్నారు. కీలకమైన ప్రాంతాల్లో స్టేషన్ల వారీగా కూడా ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు. తద్వారా ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు పక్కా నిఘా ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేస్తున్నామని సీపీ రామకృష్ణ వివరించారు

# జగన్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని దర్గాలో ప్రార్ధనలు



**ఇబ్రహీంపట్నం మే 21(వార్తా ప్రభ ప్రతినిధి):** -పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రతి పేదవాడు తల ఎత్తుకొని బ్రతికేలాగా చేసిన పేదల పెన్నిధి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో విజయం సాధించి మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని కొండపల్లి లోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రం హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా దర్గా లో ప్రత్యేక ప్రార్ధన నిర్వహించారు కొండపల్లి వైఎస్ఆర్సిపి నాయకులు. దేవుడు మరియు ప్రజలందరి ఆశీస్సులతో మళ్లీ వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఏర్పడి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి ప్రమాణం స్వీకారం చేసి ప్రజలందరికీ మంచి జరగాలని, అదేవిధంగా మైలవరం నియోజకవర్గం లో ఎమ్మెల్యే అభ్యర్థి సామాన్యుడైన సర్నాల తిరుపతిరావు మంచి మెజార్టీతో విజయం సాధించాలని కాంక్షిస్తూ దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలిటీ సచివాలయం కన్వీనర్స్ షేక్ జానీ షరీఫ్. కాలగడ్డ మనోహర్. మొగిలి నాగరాజు, మాదుగుల చందు, పిట్టల మల్లికార్జున రావు, డొక్కా మాల పవన్ కుమార్,కుంచెం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కొండపల్లిలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి



**ఇబ్రహీంపట్నం మే 21 (వార్తా ప్రభ ప్రతినిధి):**- కొండపల్లిలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. రాజీవ్ గాంధీ చిత్రపటానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోతురాజు ఏసుదాసు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోతురాజు మాట్లాడుతూ ఈ దేశానికి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని పరిచయం చేసిన మహానుభావుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఓటు హక్కు కల్పించి పంచాయతీరాజ్ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చి 73, 74వ రాజ్యాంగ సవరణ చేసి కేంద్రం నుంచి నేరుగా పంచాయతీలకు నిధుల విడుదల చేసే విధంగా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ అక్కల నాగేంద్రప్రసాద్, చెరుకు ఆనందరావు, పోతురాజు థామస్ పాల్, కోటేశ్వరరావు, చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

# కాకాణి అవినీతిపై పెద్ద పుస్తకమే రాయొచ్చు -సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



**నెల్లూరు మే 21 (వార్తా ప్రభ ప్రతినిధి):** : బెంగళూరు రేవ్‌పార్టీతో సంబంధం లేదని మంత్రి కాకాణి చెబుతున్నారని, ఆయన పేరుతో ఉన్న స్టిక్కర్ అక్కడి కారులో ఎలా దొరికిందని టీడీపీ నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రశ్నించారు. నెల్లూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. రేవ్ పార్టీ జరిగిన ఫాంహౌస్ యజమాని గోపాల్ రెడ్డి కాకాణికి మిత్రుడు. ఈ వ్యవహారంతో సంబంధం లేదంటున్న కాకాణి స్టిక్కర్ అక్కడ ఎలా దొరికింది. నకిలీ పత్రాలు, నకిలీ మద్యం తయారీలోనూ ఆయనకు సంబంధాలున్నాయి. కాకాణి అవినీతిపై పెద్ద పుస్తకమే రాయొచ్చు. సంఘ విద్రోహ శక్తులతో ఆయనకు లింకులున్నాయని సోమిరెడ్డి ఆరోపించారు.

# సిట్ నివేదికను డీజీపీ వెంటనే బయటపెట్టాలి - బొండా ఉమ



**మంగళగిరి, మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి):** సీఎం జగన్ కోసం చట్టాన్ని అతిక్రమిస్తే జైలు పాలయ్యేది అధికారులేనని టీడీపీ నేత బొండా ఉమ హెచ్చరించారు. మంగళగిరిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సిట్ నివేదికను డీజీపీ వెంటనే బయటపెట్టాలి. తెదేపా నేతలపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి. రాష్ట్రంలో రక్తపాతం సృష్టించిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పిన్నెల్లి సోదరులు, భూమన కరుణాకర్ రెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, చెవిరెడ్డిపై చర్యలు తీసుకోవాలి. సస్పెండ్ అయిన అధికారుల కాల్ డేటాను బయటకు తీయాలి. అరాచకం సృష్టించిన నేతల కాల్ డేటాను బయటకు తీసి అరెస్టు చేయాలి. వైకాపా నేతల ఇళ్లలో బాంబులు, వేట కొడవళ్లు దొరికినా కేసులు నమోదు చేయకపోవడం దారుణం. ఆ పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్న అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని బొండా ఉమ డిమాండ్ చేశారు.

# రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివి-అశోక్ దత్తులూరి



**కూకట్ పల్లి,మే21 (వార్తాప్రభ):** భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 33 వ వర్ధంతి సందర్భంగా మంగళవారం దీనబంధు కాలనీ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన గొట్టిముక్కల వెంకటేశ్వరావు,దుత్తలూరి అశోక్. ఈ సందర్భంగా గొట్టిముక్కల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఐటీ రంగంలో రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేని అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రారెడ్డి, మోహన్ రావు,పరశురామ్, సోపాన్ రావు,రాజు,మల్లేష్,మరియు కాలనీవాసులు,యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆమె ఎక్కడ పని చేసినా వివాదాస్పదమే

**అక్రమ వసూలు చేస్తున్నారంటూ పొదుపు మహిళలు ఆవేదన**

**ఎటువంటి పైసా వసూల్ చేయలేదంటూ ఏపీఎం సృజన వివరణ**



**చేజర్ల మే 21 (వార్తాప్రభ)** మండలంలో పొదుపు సంఘాల మహిళల వద్ద నుండి వివో ఏల ద్వారా పైసా వసూలు చేశారని పలువురు పొదుపు మహిళా సంఘాలు మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇక్కడ పనిచేస్తున్న ఏపిఎం సిహెచ్ సృజన పైసా వసూల్ చేస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. ఆమె ఏ మండలంలో పనిచేసిన వివాదాస్పదంగానే పనిచేస్తుందని అక్రమ వసూళ్లకు పాల్పడే బాధ్యత రాహిత్యంగా ఉద్యోగం చేస్తుందని పలువురు గుసగుసలాడుకోవడం మండలంలో ఆమె హాట్ టాపిక్ గా మారింది. అయితే గ్రామాలలో ఉన్న పొదుపు సంఘాల మహిళలు ఆమె వచ్చినప్పటినుండి మా వద్ద ఏదో ఒక రూపంలో వివో ఏలు ద్వారా పైసా వసూల్ అవుతుందని పైసా వసూల్ కి మేము గురి అవుతున్నామంటూ బాధితులు గతంలో చాలాసార్లు చాలా విధాలుగా చెప్పడం జరిగింది. పొదుపు మహిళల పట్ల ఆమె ప్రవర్తన తీరు సరిగా లేదంటూ పెద్ద ఎత్తున పొదుపు మహిళలు ఎదిరించిన సందర్భాలు లేకపోలేదు. ఇదంతా వివో ఏలే చేస్తున్నారా లేదంటే వారి చేత ఏపిఎం చేస్తుందా అనే సందేహాలకు ఏపిఎం కార్యాలయం తావిచినట్లయింది. వాస్తవానికి పొదుపు మహిళల నుండి పైసా వసూలు చేస్తున్న విషయం పొదుపు మహిళలే చెప్పడం విశేషం. ఒక లోను శాంక్షన్ చేస్తే అమౌంట్ బ్యాంకు నుంచి తీసుకున్న తర్వాత ప్రతి మహిళ ఎంతో కొంత అమౌంట్ వివో ఏల ద్వారా ఏటీఎం కి చేరుతుందని పొదుపు మహిళల నుండి వస్తున్న విశ్వసనీయ సమాచారం. అయితే ఇటీవల ఏప్రిల్ 10వ 12వ 16వ తేదీలలో వివో ఖాతాలో వివో ఏలకు సంబంధించిన ఇన్సెంటివ్ స్ డబ్బులు జమ కాబడినవని అయితే అవి ఖాతా నుండి వివో లు డ్రా చేసి తెచ్చి ఇవ్వాలంటూ ఒత్తిడి తీసుకొచ్చారని కొంతమంది వివోఎలా బాధను వెళ్ళబుచ్చారు. ఎట్టకేలకు పడిన ఇన్సెంటివ్ లు మొత్తం డ్రా చేసి సంబంధిత శాఖ అధికారికి ముట్ట చెప్పినట్లు వివో ఏలు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు ఏపీఎం కార్యాలయంలో జరుగుతున్న పైసా వసూళ్లకు సంబంధించిన తీరును పరిశీలన చేసి పూర్తి విచారణ చేసి పైసా వసూలుకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలంటూ పొదుపు సంఘాల మహిళలను ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీని గురించి సోషల్ మీడియా వేదికలో పలు అంశాలను లేవనెత్తగా పెద్ద సందేహాలకు ఏపీఎం కార్యాలయం తావిచినట్లయింది. చివరగా చేజర్ల మండల ఏపిఎం సృజన ఈ విధంగా వివరణ ఇస్తూ ఎటువంటి పైసా వసూల్ కు నేను పాల్పడలేదని ఆమె వివరణ ఇచ్చారు. మహిళా మార్ట్ వాటాదనాలకు సంబంధించి చేజర్ల మండలం లో మొత్తం 770 సంఘాలు కలవు. ఒక్కొక్క సంఘం 3100 వాటాధనం చెల్లించాలి. ఆ ప్రకారం మొత్తం 2387000 సంఘాలు నుండి వసూలు కావాలి. అయితే సంఘాల నుండి 415000 మాత్రమే వసూలు అయినది. ఇంకనూ 1972000 వసూలు కావలసివున్నది. వసూలు అయినా మొత్తం కూడా సంఘం నుండి సంఘబంధం నకు సంఘబంధం నుండి సంఘమిత్ర బదిలీ అయినవి. ఎక్కడ ఏ స్థాయిలో కూడా నగదు దుర్వినియోగం జరగలేదు. పూర్తిగా వసూలు అయిన తర్వాత ప్రభుత్వ ఆదేశముల ప్రకారం ఉన్నతాధికారుల పర్యవేక్షణాలో మహిళా మార్ట్ పై నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. స్త్రీనిధి కీ సంబంధించి ఋణం మంజూరు స్త్రీనిధి నుండి నేరుగా సంఘం ఖాతాకు జమ అవుతుంది. రికవరీ సంఘం వారు సంఘబంధం ఖాతాలో జమ చేస్తారు. సంఘబంధం నుండి నేరుగా స్త్రీనిధి క్రెడిట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్, విజయవాడ వారికి బదిలీ అవుతుంది. ఇక్కడ ఏ స్థాయిలో కూడా నగదు లావాదేవీలు జరుగుటకు వీలులేదు. ఉన్నతి లోన్ మంజూరు సీఈఓ సెర్ప్ వారి నుండి నేరుగా సంఘం ఖాతాకు జమ అవుతుంది. తిరిగి చెల్లింపు సంఘం నుండి సంఘబంధం నకు జమ అవుతుంది. సంఘబంధం నుండి ముఖ్య కార్యనిర్వ హణాధికారి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ విజయవాడ వారి ఖాతా కు బదిలీ అవుతుంది. ఇక్కడ ఏ స్థాయిలో కూడా నగదు లావాదేవీలు జరుగవు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా ఓ పత్రిక లో మంగళవారం 21.05.2024 న మహిళా మార్ట్ పేరుతో 23 లక్షలు స్వాహా అని రావడం జరిగింది. వసూలు అయిన మొత్తం 4.15 లక్షలు అయితే 23 లక్షలు ఎలా స్వాహా చేస్తారు? ఎలా సాధ్యం ? అంటూ వివరణ ఇచ్చారు.

# చిరమన పీహెచ్సీ సిబ్బందికి అభినందన





**అనుమసముద్రంపేట మే 21 (వార్తాప్రభ)** ఏఎస్ పేట మండలంలోని చిరమణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పనిచేస్తున్న డాక్టర్లు ఆరోగ్య సిబ్బందిని హైదరాబాదులోని రెయిన్ బో హాస్పిటల్స్ అధినేత డాక్టర్ కంచర్ల రమేష్ సూచనల మేరకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిరమణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్న డాక్టర్లు జ్యోతి రాణి నాగ వినూత ఆరోగ్య సిబ్బందిని అభినందించి ఈ మేరకు లంచ్ బాక్స్ లను కంచర్ల రమేష్ నాయుడు మేనల్లుడు ఉప్పుగండ్ల అంకయ్య చౌదరి సురేంద్రలు అందజేశారు అనంతరం అంకయ్య చౌదరిని శాలువా కప్పి బొకేను అందజేసి సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ షఫీ పీహెచ్ఎన్ జ్యోతి ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి నివాళ్లు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

**ఆదిలాబాద్ మే 21 (వార్తాప్రభ)** సాంకేతిక విప్లవానికి నాంది పలికిన మహనీయుడు అనేక సంస్కరణలతో దేశాన్ని ముందుకు నడిపించిన మేధావి రాజకీయ వేత్త మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ నేతలు కొనియాడారు.

# దేశ సమైక్యత కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ...

- నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్ ఘన నివాళి



**కూకట్ పల్లి ,మే21 (వార్తాప్రభ):** భారత రత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్ బి డివిజన్ రాజీవ్ సర్కిల్ లోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ,టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగంలు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ప్రపంచంలోనే పిన్న వయస్కుడిగా ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి సమర్ధవంతంగా సుస్థిరపాలన అందించిన రాజకీయ నాయకుడిగా రాజీవ్ గాంధీ చరిత్రలో నిలిచారని, రాజకీయాలంటే ఇష్టం లేకపోయినా ప్రధానమంత్రిగా చరిత్రలో నిలిచిపోయే విధంగా శాస్త్ర సాంకేతిక రంగ వృద్ధికి ఊతమిచ్చారని అన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ దివంగత రాజీవగాంధీ దేశానికి చేసిన సేవలు ఎన్నడూ మరువలేనివని, విద్యార్థులకు సాంకేతిక విద్యను నేర్చుకునేలా చేసింది రాజీవ్ గాంధీయేనని, సాంకేతిక విప్లవం ద్వారా భారత దేశాన్ని, ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా పునాదులు వేసిన రాజీవగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని, రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం యువత ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ కార్యదర్శి గాలి బాలాజీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, గంధం రాజు, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగి రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్, మేకల రమేష్, అరవింద్ రెడ్డి, ఫణి కుమార్, గిడుగు అప్పారావు, విట్టల్ రెడ్డి, రామారావు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు రజిత, రేష్మ, స్వరూప, గోపాల్ చౌదరి, శేఖర్ గజానంద్, అశోక్, అరవింద, ప్రణతి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి

**కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి**



**తొర్రురు మే 21(వార్తా ప్రభ)**స్థానిక పట్టణం కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత రత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి నీ కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. మంగళవారం ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని స్థాపించిన నాటి నుండి నేటి వరకు ఇందిరా గాంధీ కుటుంబం దేశ సేవ కోసం వారి కుటుంబం ప్రాణ త్యాగాలు చేయడం జరిగిందని, వారన్నారు. దేశం అభివృద్ధి చెందాలని ప్రజలు సుభిక్షంగా ఉండాలని అన్ని వర్గాల సంక్షేమమే ఏకైక లక్ష్యంగా స్వర్గీయ రాజీవ్ గాంధీ దేశ ప్రధానిగా చేసిన సేవలు మరువలేనివి అన్నారు. ఇలాంటి గొప్ప నాయకున్ని కాంగ్రెస్ పార్టీ కోల్పోవడం జరిగిందని, అయినా కూడా దేశ రక్షణ కోసం ప్రజల సంక్షేమం కోసం ఆ కుటుంబం ఏనాడు కూడా వెనకాడలేదని, వారు గుర్తు చేశారు, ఇందిరా రాజీవ్ గాంధీ లు ప్రజాసేవలో ప్రాణాలర్పించడం జరిగిందని పేర్కొన్నారు, కావున వారి ఆశయ సాధన కోసం దేశ ప్రజలంతా కృషి చేయాలని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా ఆధునిక భారతానికి పునాదులు వేసి.. అణగారిన బతుకుల్లో వెలుగులు నింపి.. ఆఖరి క్షణం వరకు దేశం కోసమే బతికిన మహానేత, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని వారు కొని ఆడారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు, మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ముఖ్యనాయకులు, యూత్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు

# జిల్లాలో సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్న ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనర్ పి.హెచ్.డి.రామకృష్ణ

**● జిల్లాలో విస్తృతంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు ● ఎన్నికల నేపథ్యంలో అల్లర్లకు పాల్పడు వారిపై మరియు పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా ● ఓట్ల లెక్కింపు, ఎన్నికల ఫలితాల విడుదల క్రమంలో రాజకీయ ప్రేరేపిత హింసాత్మక ఘటనలకు తావులేకుండా చర్యలు. ● ఎన్నికల కౌంటింగ్ పూర్తయ్యేంతవరకు ప్రజలకు అవగాహన కార్యక్రమాల నిర్వహణ. ● సమస్యలు సృష్టించిన లేదా ప్రేరేపించినా అట్టి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు. ● నిత్యం ఫుట్ పెట్రోలింగ్ లు మరియు వాహన తనిఖీలు**



**విజయవాడ పశ్చిమ మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్నికలు ముగిసిన అనంతరం జరిగిన సంఘటనలు దృష్టిలో ఉంచుకుని అసాంఘిక కార్యకలాపాలు జరుగుతాయని గుర్తించబడిన పరిసర ప్రాంతాలలో అణువణువు, క్షుణ్ణంగా సోదాలు చేయడం జరుగుతుందని, మద్యం, మందు గుండు సామగ్రి అక్రమ నిల్వలపై, అనుమానం ఉన్న వ్యక్తులపై ఆరా తీయడం జరిగిందని, శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులపై పూర్తి నిఘా ఏర్పాటు చేయడం జరిగందని, ఎన్నికల ప్రక్రియలో బాగంగా ఓట్ల లెక్కింపు రోజు మరియు ఫలితాల అనంతరం ఎటువంటి అసాంఘిక కార్యక్రామాలలో పాల్గొనడం చేయరాదని హెచ్చరిస్తూ పోలీసులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. కేసులలో ఇన్వాల్వ్ అవ్వకూడదని, ఎన్నికల నేపథ్యంలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన, కేసులలో ఇన్వాల్వ్ అయిన, ఎక్కడో ఏదో జరిగిందని వచ్చిన అపోహాలను పరిగణలోనికి తీసుకుని ఎటువంటి అల్లర్లు, గొడవలు, ఇతర సమస్యలు సృష్టించిన లేదా ప్రేరేపించిన అటువంటి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటూ వారిపై రౌడీ షీట్స్ ఓపెన్ చేయడం జరుగుతుందని పోలీస్ కమీషనర్ పి. హెచ్.డి.రామకృష్ణ తెలియజేశారు. ఈ నేపథ్యంలోసోమవారం సాయంత్రం ఆయా డివిజన్ల ఏ.సి.పి.ల ఆధ్వర్యంలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిదిలోని 35 ప్రదేశాలలో ఇన్స్పెక్టర్లు వారి సిబ్బందితో కలిసి ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ ఫుట్ పెట్రోలింగ్నిర్వహించు సమయంలో 60 మందిపై కేసులు నమోదు చేయడం జరిగింది. అదేవిధంగా 61 మంది అనుమానితులు అదుపులోనికి తీసుకుని వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. మొత్తం 600 షాప్స్ యజమానులకు మరియు 2500 మంది సామాన్య ప్రజలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. అలాగే మంగళవారం తెల్లవారు జామున రూరల్ డి.సి.పి. కె.శ్రీనివాసరావు పర్యవేక్షణలో నందిగామ ఏ.సి.పి. డాక్టర్ బి.రవికిరణ్ మరియు సి.సి.ఎస్.ఏ.సి.పి.శ్రీమతి స్రవంతి రాయ్ ల ఆధ్వర్యంలో నందిగామ డివిజన్ పరిదిలోని నందిగామ డి.వి.ఆర్.కాలనీ ఏరియా మరియు తిరువూరు ఏ.సి.పి. మురళి మోహన్ ఆధ్వర్యంలో మైలవరం పోలీస్ స్టేషన్ పరిదిలోని దేవుని చెరువు గ్రామాలలో కార్డన్ %ಡ% సెర్చ్ నిర్వహించి చెడు నడత కలిగిన వ్యక్తులు, పాత నేరస్థులు గురించి సమగ్ర సమాచారం సేకరించడంతో పాటు ప్రస్తుతం వారి నడవడిక, కార్యకలాపాలపై విచారించడం జరిగింది. ఈ కార్డన్ అండ్ సెర్చ్ లలో 867 ఇళ్ళను తనిఖీ చేసి, 7440 మందిని చెక్ చేసి వారిలో 72 మంది అనుమానితులను ఐరిష్ ద్వారా చెక్ చేయగా పాత కేసులు ఉన్న ఆరుగురు వ్యక్తులను గుర్తించడం జరిగింది. అలాగే 120 మోటారు సైకిళ్ళను చెక్ చేసి 47 మోటారు సైకిల్ లను సీజ్ చేయడం జరిగింది. ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనర్ పి. హెచ్.డి.రామకృష్ణ ఆదేశాల మేరకు ఎన్. టి. ఆర్.జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో ఆయా ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ పోలీస్ అధికారులు వారి సిబ్బందితో కలిసి నగరంలోని అన్ని ముఖ్య ప్రదేశాలలో శాంతి భద్రతలు పరిరక్షణ మరియు వివిధ అసాంఘిక కార్యకలాపాల నివారణకు, సామాన్య ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురిచేయు వారిని గుర్తించేందుకు ఫుట్ పెట్రోలింగ్, విజిబుల్ పోలీసింగ్, వాహన తనిఖీ మరియు కార్డన్ %ಡ% సెర్చ్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. తద్వారా అసాంఘిక శక్తులు, నేరస్థులపై చట్టపరమైన చర్యలు తీసుకుని, సామాన్య ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడం జరుగుతోందని తెలియజేస్తూ ప్రజలు పోలీస్ శాఖ నిర్వహించే ఇటువంటి కార్యక్రమానికి తమ వంతు సహకారాన్ని అందించాల్సిందిగా కోరుతున్నాము. సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, అనుమానాస్పద వ్యక్తులకు సంబంధించిన ఏదైనా సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని సి పి తెలిపారు




# వారికి సీఆర్పీసీ 41 నోటీసులిచ్చాం -కఠిన చర్యలు తీసుకుంటాం

**ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా**



**అమరావతి, మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రవ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కార్డన్ సెర్చ్ ఆపరేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. 301 సమస్యాత్మాక ప్రాంతాలను గుర్తించి సోదాల నిర్వహించినట్లు తెలిపారు. సోదాల్లో ఎలాంటి పత్రాలు లేని 1104 వాహనాలు జప్తు చేసినట్లు చెప్పారు. 482 లీటర్ల నాటుసారా, 33.32 లీటర్ల మద్యం, 436 లీటర్ల నాన్ డ్యూటి లిక్కర్ స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ఎన్నికల రోజు, అనంతరం జరిగిన పరిణామాల్లో నమోదైన కేసుల్లో 1522 మందిని గుర్తించామన్నారు. కొంత మందికి 41 సీఆర్ పీసీ కింద నోటీసులు ఇచ్చినట్లు వెల్లడించారు. ఎన్నికల రోజు నమోదైన కేసుల్లో 2790 మందిని గుర్తించి పలువురిని అరెస్టు చేశామన్నారు. ఎన్నికల అనంతరం నమోదైన కేసుల్లో 356 మందిని గుర్తించి పలువురిని అరెస్టు చేశామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ కేసుల్లో గుర్తించిన 85 మంది ముద్దాయిలపై హిస్టరీ షీట్లు ఓపెన్ చేశామన్నారు. ముగ్గురిపై పీడీయాక్ట్, మరో ఇద్దరిని బహిష్కరించేందుకు సిఫార్స్ చేశామని డీజీపీ తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లు గుర్తిస్తే 112,100 కు డయల్ చేసి వివరాలు తెలిపితే వెంటనే కఠిన చర్యలు తీసుకుంటామని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా పేర్కొన్నారు.

# ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న పదవికి రాజీనామా చేయాలి

- సైకిల్ గుర్తుపై పోటీ చేసి గెలవాలి
- జడ్పీ వైస్ చైర్ పర్సన్ గరికపాటి శ్రీదేవి



**ఇబ్రహీంపట్నం మే 21 (వార్తా ప్రభ ప్రతినిధి):** –వైసీపీని వీడి టీడీపీలో చేరిన ఎంపీపీ జ్యోత్స్న మండల పరిషత్ సమావేశానికి అధ్యక్షత వహించేందుకు అర్హత లేదని అన్నారు ఉమ్మడి జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి రాంబాబు. ఇబ్రహీంపట్నంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఫ్యాను గుర్తుపై విజయం సాధించిన జ్యోత్స్నకు విలువలు ఉంటే ఎంపీటీసీ సభ్యత్వానికి, ఎంపీపీ పదవికి రాజీనామా చేసి సైకిల్ గుర్తుపై పోటీ చేసి గెలవాలన్నారు. 11 మంది సభ్యుల్లో 8 మంది వైసీపీ సభ్యులు సోమవారం జరిగిన మండల పరిషత్ సమావేశాన్ని బహిష్కరించారని, ఎంపీపీ జ్యోత్స్న నిబద్ధత లేకుండా పార్టీ మారారు. ఫ్యాను గుర్తుపై గెలిచి వైసీపీని మోసం చేసి టీడీపీలో చేరిన జ్యోత్స్న మండల సమావేశానికి అధ్యక్షత వహిస్తే సహించేది లేదన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ బాణావత్ నాగ బాలమ్మ, కేతనకొండ ఎంపీటీసీ – 1 పులి సువర్ణ రాజు, కేతనకొండ ఎంపీటీసీ – 2 కొమ్మూరు రామకోటేశ్వరరావు (బాలా), మూలపాడు ఎంపీటీసీ సభ్యురాలు గొట్టుముక్కల రాధ, దాములూరు ఎంపీటీసీ ఉప్పులూరు నాగేశ్వరరావు, కాచవరం ఎంపీటీసీ ముద్దంగుల రంగస్వామి, కో – ఆప్షన్ సభ్యుడు పఠాన్ నాగుల్ మీరా, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ ను పరామర్శించిన కైకలూరు గౌడ సంఘ నేతలు





**: కైకలూరు మే 21 (వార్తా ప్రభ)** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు ఇటీవల గుండెపోటుకు గురై విజయవాడ రమేష్ ఆస్పత్రిలో వైద్య సేవలు పొంది డిశ్చార్జ్ కావడంతో మంగళవారం కైకలూరు నియోజకవర్గ గౌడ సంఘం ఆధ్వర్యంలో సుమారు 20 కార్లతో 100 మంది కైకలూరు నుండి మచిలీపట్నంలోని ఆయన నివాసం వద్దకు భారీగా తరలివెళ్లి నారాయణ, బుల్లయ్యలను పరామర్శించారు. ఈ సందర్భంగా కొనకళ్ళ నారాయణ మాట్లాడుతూ తన ఆరోగ్యం బాగానే ఉందని మీ అందరి ఆశీస్సులతో చల్లగా ఉన్నానని తెలుపుతూ ఇంత పెద్ద ఎత్తున తనను పరామర్శించేందుకు కైకలూరు నియోజకవర్గం నుండి భారీగా తరలివచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర గౌడ సంఘ వైస్ చైర్మన్ పోసిన చెంచు రామారావు, బొర్రా చలమయ్య, కైకలూరు నియోజకవర్గం గౌడ సంఘ అధ్యక్షులు పోలగాని నాగరాజులు ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో మండవల్లి, ముదినేపల్లి, కైకలూరు, కలిదిండి మండలాల అధ్యక్షులు, గౌడ సంఘ నాయకులు తదితరులు ఉన్నారు.

# అనంత్ డైమండ్స్ ముద్రించిన హనుమజ్జయంతి ఆహ్వాన పత్రిక ను ఆవిష్కరించిన భక్తులు



**హనుమాన్ జంక్షన్,మే 21 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ లోని ప్రసిద్ధ శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో ఈ నెల 27 నుండి జూన్ నెల 1 వ తేదీ వరకు ఆరు రోజులపాటు జరగనున్న 23 వ హనుమజ్జయంతి ఉత్సవాలకు సంబంధించి ఆహ్వాన పత్రిక ను, వాల్ పోస్టర్ ను మంగళవారం ఉదయం ఆవిష్కరించారు. ముందుగా ఆహ్వాన పత్రిక లను ప్రధాన అర్చకులు మారేపల్లి సీతారామా చార్యులు, గొట్టిపాళ్ళ శ్రీనివాసా చార్యులు ఆహ్వాన పత్రికలను దేవుని పాదాలవద్ద ఉంచి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు అప్పన కనక దుర్గా ప్రసాద్, చలమలశెట్టి రమేష్ బాబు, నెరుసు భూషణం, ఇఓ కూచిపూడి శ్రీనివాస్ , సుంకర సుభాష్ చంద్రబోస్,తాడి రంగారావు, మేడేపూడి రామమోహన్ రావు, కొండేటి కనక దుర్గారావు, వడ్డి వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి



**అమలాపురం,మే 21 (వార్తాప్రభ) :** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం అమలాపురం నల్ల వంతెన వద్ద ఉన్న అమలాపురం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయము నందు మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి కార్యక్రమం అమలాపురం పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి అధ్యక్షతన అమలాపురం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయితా బత్తుల సుభాషిణి ఆధ్వర్యంలో శ్రీ రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమంలో సుభాషిణి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ చిన్న వయసులోనే ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన రాజీవ్ గాంధీ ఆయన పాలన లో అందరి మన్ననలు పొందారని దేశంలో టెలియకమ్యూనికేషన్ అభివృద్ధి చేశారు. 18 సంవత్సరాలకే ఓటు హక్కు తీసుకువచ్చారని ,ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మొదట తీసుకువచ్చింది రాజీవ్ గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు పేరి శర్మ, సీనియర్ నాయకులు ఆర్లపెల్లి ముత్యం, కట్టోజు శ్రీను,సుబ్బారావు, అయితబత్తుల కుమార్ సింగ్, కోలా రమణ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన వాసవీ జయంతి మహోత్సవాలు






**పెడన,మే 21 (వార్తాప్రభ) :** పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యం లో స్థానిక శ్రీ వాసవి క్షేత్రమునందు సంఘ అధ్యక్షులు డా కొల్లూరి చిన్న పర్యవేక్షణలో నిర్వహించిన శ్రీ వాసవి జయంతి మహోత్సవములు ఈరోజు నిర్వహించిన భారీ అన్న సమారాధన కార్యక్రమం తో ముగిసినవి ఈ కార్యక్రమానికి పెడన పట్టణ మరియు పరిసర ప్రాంత ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. జై వాసవి జై జై వాసవి అని అంటూ శ్రీ వాసవి మాతను స్మరించారు. ఈ సందర్భముగా పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి వారు గులాబీలు చామంతులు మల్లెలు కాగడా మల్లెలు బ్లూ పసుపు చామంతులు మొదలగునవి 108 కిలోలు పూలతో శ్రీ వాసవి మాత కు పుష్పాభిషేకం (పుష్పయాగం) పూజా కార్యక్రమాన్ని 125 మంది మహిళా భక్తులు, పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి కార్యవర్గ సభ్యులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ వాసవి క్షేత్రం నిర్మాణం జరిగిన 50 సంవత్సరాలలో తొలిసారి మహా పుష్పాభిషేకం నిర్వహించడం విశేషం. ఈ సందర్భంగా పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి వారు ఆలపించిన భక్తి పాటలు పలువురు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నవి. ఈ కార్యక్రమంలో పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా కొల్లూరి చిన్న ఉపాధ్యక్షులు చిట్టూరి పశుపతినాథ్ బాబు కొల్లిపర నరసింహారావు ఆర్గనైజింగ్ కార్యదర్శి కొల్లూరి రాజా కార్యదర్శి జవాజి నాగు ఉత్సవముల కమిటీ కన్వీనర్ కొల్లూరి రాధాకృష్ణ ఆర్థిక సలహాదారులు సమయమంతుల ముత్యాలరావు కార్యవర్గ సభ్యులు దేసు శ్రీనివాస్ పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి గౌరవ సలహాదారులు కొమ్మూరి శారద, కొల్లూరి మంజులత అధ్యక్షులు తమ్మన లక్ష్మీ తయారు ప్రధాన కార్యదర్శి మామిడి సావిత్రి కార్యనిర్వాహక అధ్యక్షురాలు కొమ్మూరి విజయదుర్గ కోశాధికారి పొన్నూరు అపర్ణ కార్యవర్గ సభ్యులు కొల్లూరి పద్మ, మామిడి రేణుక పలువురు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు భంగం వాటిల్లితే కఠిన చర్యలు - ఎస్ ఐ నాగరాజు




**కృత్తివెన్ను,మే 21 (వార్తాప్రభ) :** ఎన్నికల ఫలితాలు దృష్టిలో ఉంచుకుని ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు అంటూ కృత్తివెన్ను ఎస్ ఐ కే నాగరాజు హెచ్చరించరు ఎన్నికల ఫలితాల్లో భాగంగా ఉద్దేశపూర్వకంగా సోషల్ మీడియాలలో అభ్యంతరకరమైన పోస్టులు పెట్టి, ఆధారాలు లేకుండా కథనాలు రాసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని, అందుకు సంబంధిత గ్రూప్ అడ్మిన్లే బాధ్యత వహించాలని ఆయన చెప్పారు. 144 సెక్షన్ అమలులో ఉన్నందువల్ల ముగ్గురుకు మించి ఎక్కువ గుంపులు ఉండరాదని ఎన్నికల ఫలితాలు వచ్చినప్పుడు, రాజకీయ నాయకులు, మరియు కార్యకర్తలు ప్రత్యర్థుల ఇళ్లు,కార్యాలయాలు ముందు బాణసంచా కాల్చరాదని, పెట్రోలు డీజిల్ ను బాటిల్స్ లో సరఫరా చేయడం నిలిపేయాలని, ఈ అంశాన్ని ఎన్నికల కమిషన్ ధ్రువీకరించి ఉత్తర్వులు జారీ చేసిందని, ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఎక్కడా కూడా బహిరంగ సభలు, సమావేశాలు,బైక్ ర్యాలీలు నిర్వహించేందుకు అనుమతులు లేవని, ద్విచక్ర వాహనాలతో స్టంట్స్ వేస్తూ వాహనాల యొక్క సైలెన్సర్లను తొలగించి పెద్ద పెద్ద శబ్దాలు చేసి, చుట్టుపక్కల ప్రజానీకానికి ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలో శాంతిభద్రతలకు ఎలాంటి భంగం వాటిల్లకుండా ప్రజలు తమవంతుగా సహాయ సహకారాలు అందించాల్సిందిగా మండల ప్రజలను కృత్తివెన్ను ఎస్ఐ నాగరాజు కోరారు.

# పెట్రోలు బంకులను తనిఖీ చేసిన తహసీల్దార్




**కృత్తివెన్ను,మే 21 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం లో ఎన్నికల ఫలితాలు దృష్ట్యా ఎన్నికల కమిషన్ వారి ఉత్తర్వులు మేరకు ఏ పెట్రోల్ బంక్ లోనూ బాటిల్స్ లో గాని లేదా డబ్బాలలో గాని పెట్రోలు మరియు డీజిల్ విక్రయించరాదని, ఒకవేళ విక్రయించినట్లయితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు అంటూ మండలంలోని అన్ని పెట్రోల్ బంకులను తనిఖీ చేసిన మండల తహసిల్దార్ సుందర్ సింగ్ పెట్రోల్ బంక్ యజమానులు ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మంగళవారం నాడు బంకులను తనిఖీ చేసిన ఆయన ఎలక్షన్ కమిషన్ మరియు కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ఖచ్చితంగా ఈ నిబంధనలు పాటించి తీరాల్సిందేనని పెట్రోల్ బంక్ యజమానులను హెచ్చరించారు.

# అలయన్స్ క్లబ్బు ద్వారా మరిన్ని సేవలు: ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 106గవర్నర్ అలై.వనుం శ్రీనివాసరావు





**కాకినాడ,మే 21 (వార్తాప్రభ) :** అలయన్స్ క్లబ్బుల ద్వారా వివిధ రూపాల్లో మరిన్ని సేవలను నిర్వహిస్తామని అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వనుం శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం వనుం శ్రీనివాసరావు జిల్లా గవర్నర్ గా ఎన్నికైన అనంతరం కాకినాడలోని కాస్మో పాలిటిన్ క్లబ్ లో సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. క్లబ్ సభ్యుల కుటుంబాల ఆధ్వర్యంలో మనమంతా అనే కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ సి. బాలచంద్రన్, పూర్వ ప్రెసిడెంట్ బి. తిరుపతి రాజులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించగా బాలచంద్రన్ మాట్లాడుతూ అలయన్స్ క్లబ్ ఏర్పాటు చేశామన్నారు క్లబ్లో సభ్యులు దిన దిన సేవలను విస్తృతం చేస్తూ ఉన్నతికి ఎంతో పాటు పడ్డారన్నారు.గవర్నర్ గా ఎన్నికైన వనుం శ్రీనివాసరావు దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అలయన్స్ క్లబ్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఫాస్ట్ ప్రెసిడెంట్ బిఎం.రావు,2వ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ డిబిజీ శాస్త్రి, ఇంటర్నేషనల్ డైరెక్టర్ మాటూరు శిరీష, సౌత్ మల్టిపుల్ చైర్మన్ ఎస్. రాజేంద్రన్, ఐసీసీ మెంబర్షిప్ కోఆర్డినేటర్ చప్పిడి వెంకటేశ్వరరావు, బుచ్చిరాం డిస్ట్రిక్ట్ గవర్నర్లు శీర లక్ష్మి, కెవి సత్యనారాయణ,ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ కే మునిరెడ్డి, పిఆర్ఓ దిలీప్ కుమార్ సదనాని తదితరులు పాల్గొన్నారు.

# ఆ సందేశాలలో నిజం లేదు : జిల్లా ఎస్పీ



**కాకినాడ,మే 21 (వార్తాప్రభ) :** ఎన్నికల లెక్కింపు రోజు మరియు ఫలితాల తరువాత కాకినాడ, పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గాలలో హింసాత్మక ఘటనలు జరిగేందుకు అవకాశం వుంది" అంటూ సామాజిక మాధ్యమాల వేదికలలో వస్తున్న సందేశాలలో ఏమాత్రం నిజం లేదని కాకినాడ జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ వెల్లడించారు. గత రెండు రోజులుగా వివిధ సామాజిక మాధ్యమాల్లో కాకినాడ జిల్లాలోని కాకినాడ పట్టణ మరియు పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గాలలో, ఎన్నికల ఫలితాలకు ముందు, అనంతరం హింసాత్మక ఘటనలు జరిగే అవకాశం వుంది అంటూ నిఘా విభాగం నుండి ఎలక్షన్ కమిషన్ కు నివేదికలు వెళ్లాయని వస్తున్న వార్తల్లో నిజం లేదని జిల్లా ఎస్పీ ఈ ప్రకటన ద్వారా తెలియజేసారు.కాకినాడ జిల్లా పోలీసు శాఖలోని అధికారులు, సిబ్బంది గత 4 నెలలుగా, కేంద్ర పారా మిలటరీ బలగాల సమన్వయంతో పూర్తి స్థాయిలో గస్తీ నిర్వహించడం, అవాంచనీయ సంఘటనలు జరుగకుండా జిల్లా ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సహాయ సహకారాలతో సాదారణ ఎన్నికలను సజావుగా,ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందన్నారు.కాకినాడ జిల్లాలో చెదురుమదురు సంఘటనలు మినహా సాధారణ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో శాంతి భద్రతలు పూర్తిస్థాయి అదుపులో వుండి, ఎన్నికల నిర్వహణ సజావుగా జరిపించడంలో అహర్నిశం పోలీసులు పాటుపడ్డారన్నారు. కాకినాడ జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజక వర్గాలలో, స్థానిక పోలీసులు నిత్యం ప్రజలతో మమేకం అవుతూ, ఎన్నికలకు ముందు తరువాత పరిస్థితులు అదుపులో ఉండేలా నిరంతరం శ్రమిస్తున్నారన్నారు.గతములో జరిగిన ఎన్నికలలో నేరములు చేసిన వారిని, సమస్యలు సృష్టించే వారిని మండల రెవిన్యూ అధికారి ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ముందు పెట్టి, తదుపరి నేరములు చేయకుండా బైండోవర్ చేయడం జరిగిందన్నారు.దీనికి తోడు గొడవలు సృష్టించడానికి అవకాశం ఉన్న వ్యక్తుల కదలికలపై పోలీసులు దృష్టి సారించడం జరిగిందని, వారిని బైండొవర్ చేయడం జరుగుతుందన్నారు. భారత ఎన్నికల సంఘం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మరియు ఇతర పోలీసు ఉన్నతాధికారుల సూచనలను అనుసరిస్తూ పోలీసు అధికారులు, సిబ్బంది, శాంతిభద్రతలను పరిరక్షించే దిశగా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఇటువంటి వదంతులను వ్యాపింప చేస్తూ ప్రజలలో అపోహలు కలుగచేసే చర్యలు,నిరాధారమైన వార్తలను వ్యాప్తి చేయడం మానుకోవాలని లేని యెడల చట్ట బద్ధమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేసారు .

# జూన్ మొదటి వారంలో తెలంగాణకు నైరుతి రుతుపవనాలు..!

**హైదరాబాద్, మే 21 (వార్తాప్రభ) :** జూన్ మొదటి వారంలో తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించనున్నాయి. ఈ నెల ఖారునే కేరళను రుతుపవనాలు తాకనున్నాయి. అక్కడి నుంచి ఏపీలోని రాయలసీమ మీదుగా తెలంగాణను చేరుకోవడానికి కనీసం అయిదారు రోజుల సమయం పడుతుంది. అంటే 5-8 తేదీల మధ్య పవనాలు వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని అంచనా వేస్తున్నారు. కొంత ఆలస్యమైతే జూన్ రెండో వారంలో రాష్ట్రమంతటా విస్తరిస్తాయని వాతావరణశాఖ నిపుణులు సూచిస్తున్నారు. గతేడాది కేరళకే జూన్ 11న వచ్చాయి. తెలంగాణలో విస్తరించే సమయం 20వ తేదీ దాటిన విషయం తెలిసిందే. మహాసముద్రాల ఉపరితల ఉష్ణోగ్రతలు, వాతావరణ మార్పులన్నీ సానుకూలంగా ఉండడంతో ఈ ఏడాది నైరుతి రుతువపనాలతో సాధారణ వర్షపాతం నమోదవుతుందన్న అంచనాలున్నాయి. నైరుతి రుతుపవన గమనం ఆశాజనకంగా ఉందని జూన్ 11వ తేదీలోపే రాష్ట్రానికి వస్తాయన్న అంచనాలు ఉన్నాయని వాతావరణ శాస్త్రవేత్త శ్రావణి వివరించారు.



అమెరికా న్యూ జెర్సీ పట్టణంలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధి కి ఘనంగా నివాళులు అర్పించిన ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్స్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్.


-జి.కొండూరు,మే 21 (వార్తాప్రభ) :

# రాజీవ్ గాంధీకి ముఖ్యమంత్రి రేవంత్ నివాళి



**హైదరాబాద్, మే 21 (వార్తాప్రభ) :** ఐటీ రంగ వృద్ధికి రాజీవ్ గాంధీ బాటలు వేశారని సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా నగరంలోని సోమాజిగూడలో నేడు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ, ప్రధానిగా దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జానారెడ్డి, వి.హనుమంతరావు, షబ్బీర్ అలీ, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ తదితరులు పాల్గొన్నారు. ఇది ఇలా ఉంటే ఖమ్మం జిల్లా కూసుమంచిలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాజీవ్‌గాంధీ విగ్రహానికి నివాళి అర్పించారు. అమెరికా పర్యటనలో ఉన్న మంత్రి పొన్నం ప్రభాకర్ అక్కడి న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్ వద్ద నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సింగపూర్ విమానంలో భారీ కుదుపులు.. ఒకరి మృతి.. పలువురికి గాయాలు



సింగపూర్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానానికి పెను ప్రమాదం తప్పింది. విమానం గగనతలంలో ఉండగా ఆకస్మికంగా భారీ కుదుపులకు గురైంది. ఈ ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, 30 మందికి గాయాలయ్యాయి. ఈ విమానంలో ప్రయాణిస్తున్న ప్రయాణికుడు మరణించాడని.. పలువురు గాయపడినట్లు ఎయిర్‌లైన్ తెలిపింది. బోయింగ్ 777-300%జు=% విమానం 211 మంది ప్రయాణికులు, 18 మంది సిబ్బందితో లండన్ నుంచి సింగపూర్‌కు బయలుదేరింది. గగనతలంలో ఉండగా భారీ కుదుపులకు లోనైంది. దీంతో బ్యాంకాక్‌లో పైలట్ ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేసినట్లు విమానయాన సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. ఒకరు చనిపోయినట్లుగా.. 30 మంది గాయపడినట్లుగా సింగపూర్ ఎయిర్‌లైన్స్ ధృవీకరించింది. మృతుడి కుటుంబానికి ఎయిర్‌లైన్స్ సంతాపం తెలిపింది. క్షతగాత్రలకు వైద్యం అందిస్తున్నట్లు చెప్పింది. ప్రయాణికులకు, సిబ్బందికి సాయం అందించడమే తమ ప్రాధాన్యత అని తెలిపింది. అవసరమైన వైద్య సదుపాయాలు అందిచేందుకు థాయ్‌లాండ్‌లోని స్థానిక అధికారులతో కలిసి పని చేస్తున్నట్లు చెప్పింది. అలాగే బ్యాంకాక్‌కు ఒక బృందాన్ని పంపుతున్నట్లు ఎయిర్‌లైన్స్ వెల్లడించింది. విమానంలో కుదుపులు రావడానికి కారణాలు తెలుసుకునేందుకు సాంకేతిక సిబ్బందిని అక్కడికి పంపుతున్నట్లు తెలిపింది..

# రోజూ రాత్రి పడుకునే ముందు వెల్లుల్లి తింటే ఈ లాభాలన్నీ పక్కా..

VARTHAPRABHA HEALTH

వార్తాప్రభ ఆరోగ్య చిట్కాలు









వెల్లుల్లి ఆరోగ్యానికి చాలా మంచిది. అయితే, దీనిని తీసుకునే టైమ్ ప్రకారం కూడా ఎన్నో హెల్త్ బెనిఫిట్స్ అందుతాయి. అవేంటో తెలుసుకోండి.వెల్లుల్లిలోని ఎన్నో అద్భుత గుణాలు ఉన్నాయి. ఇందులో ముఖ్యంగా అల్లిసిన్ అనే పోషకం ఉంటుంది. ఇందులో పవర్‌ఫుల్ యాంటీ మైక్రోబయల్, శరీరంపై బ్యాక్టీరియా, వైరస్‌లకి వ్యతిరేకంగా పోరాడే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. అంతేకాకుండా ఇమ్యూనిటీ పెరుగుతుంది. దీంతో వివిధ ఆరోగ్య సమస్యల నుండి కాపాడుకోవచ్చు. అందుకోసం రోజూ రాత్రి పడుకునే ముందు వెల్లుల్లి రెబ్బని తీసుకుంటే ఇమ్యూనిటీ పెరిగి ఇన్ఫెక్షన్స్ నుంచి మనల్ని మనం కాపాడుకోవచ్చు. దీంతో పాటు ఏమేం లాభాలున్నాయో తెలుసుకోండి.

**గుండె ఆరోగ్యం..** రాత్రి పడుకునే ముందు వెల్లుల్లి తింటే గుండె ఆరోగ్యం మెరుగవుతుంది. దీనికి కారణం వెల్లుల్లిలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించే గుణాలు ఉన్నాయి. కాబట్టి, రాత్రి పూట తింటే గుండె సమస్యలు దూరమవుతాయి. కాబట్టి, రాత్రి పడుకునే ముందు ఓ వెల్లుల్లి రెబ్బ తింటే మంచిది.

**యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు..** వెల్లుల్లిలో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇది ఆక్సీకరణ ఒత్తిడితో పోరాడేందుకు, శరీరంలోని ఫ్రీ రాడికల్స్ అని పిలిచే క్యాన్సర్ కారక కణాల నుండి శరీరాన్ని రక్షించడంలో సాయపడుతుంది. రోజూ రాత్రి పడుకునే ముందు వెల్లుల్లి రెబ్బని తీసుకుంటే ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ మీ శరీరాన్ని సెల్ డ్యామేజ్ నుండి కాపాడతాయి. దీంతో వృద్ధాప్య ప్రక్రియ తగ్గుతుంది. దీంతో చర్మ ఆరోగ్యం మెరుగవవ్వడమే కాకుండా అభిజ్ఞా పనితీరు మెరుగవుతుంది. దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది.

**బరువు తగ్గడం..** శరీరం బరువు తగ్గించడానికి, శరీరంలోలోని ట్యాక్సిన్స్‌ని తగ్గించేందుకు వెల్లుల్లి తినాలి. ఇదో సహజ క్లెన్సర్‌లా పనిచేస్తుంది. ఇక్కడ అల్లిసిన్ శరీరంలోని ట్యాక్సిన్స్‌ని దూరం చేస్తుంది. కాబట్టి, రోజు ఓ వెల్లుల్లి తీసుకుంటే బాడీ క్లీన్ అవుతుంది. శరీరంలోని మలినాలను తొలగించడానికి కొవ్వుని వాడడం వల్ల బరువు తగ్గుతారు.

# అన్నం వండే ముందు బియ్యాన్ని నానబెడితే ఈ లాభాలు అందుతాయి..



రోజూ తినే ఆహారం రుచిగా, ఆరోగ్యంగా ఉండాలనుకుంటారు. అందుకోసం కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి.మనం రోజూ తినే ఆహారంలో అన్నం కచ్చితంగా ఉంటుంది. ఎవరైనా సరే ఆరోగ్యకరమైన, శుభ్రమైన ఆహారం తినడానికి ఇష్టపడతారు. అన్నం కూడా అలానే వండాలనుకుంటారు. అయితే, అన్నాన్ని కూడా ఎలా వండాలంటే బియ్యాన్ని ముందు కడిగి నానబెట్టాలి. దీని వల్ల చాలా లాభాలున్నాయి. అవేంటో తెలుసుకోండి.వండడానికి ముందు బియ్యాన్ని నానబెట్టి తింటే ఒక్కసారిగా షుగర్ లెవల్స్ పెరగడవు. దీంతో చక్కెర స్థాయిలు మెల్లిగా పెరిగుతాయి. దీంతో షుగర్ ఉన్నవారికి చాలా మంచిది.

**పోషకాల కోసం..** నానబెట్టిన బియ్యంతో వండిన అన్నాన్ని తీసుకుంటే శరీరంలోని పోషకాలు అందుతాయి. మనం రోజూ చేసే పనులని ఈజీగా చేయడానికి ఈ ఆహారం హెల్ప్ చేస్తుంది. అంతేకాకుండా ఖనిజాలు, విటమిన్లు ఎక్కువగా అందుతాయి.

**జీర్ణ సమస్యలకి చెక్..** బియ్యాన్ని నీటిలో నానబెట్టితినడం వల్ల కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్స్ సాధారణ చక్కెరలుగా మారతాయి. దీంతో త్వరగా జీర్ణమవుతాయి. ఇది కడుపు ఉబ్బరం, జీర్ణ సమస్యలు దూరమవుతాయి. మనం తీసుకునే ఆహారం నుండి కూడా పోషకాలు చక్కగా అందుతాయి.

